APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శుక్రవారం | 26 డిసెంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 109 | పేజీలు : 12 | వెల : 5/-



క్రిస్మస్ ప్రార్థనల్లో ప్రధాని మోడీ 2లో..



రేవంత్ సర్కార్‌కు హైకోర్టు నోటీసులు! 2లో..

## వేలకోట్లు సంపాదనలో మంత్రులు

# ఇద్దరైతే జైలుకే!

- జోస్యం చెప్పిన కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్
- వేలకోట్ల సంపాదనలో మునిగారని ఆరోపణలు
- ఆ ఇద్దరికి అవినీతి కేసుల్లో జైలు తప్పదని హెచ్చరిక
- కొందరు మంత్రులు భూ దందా చేస్తున్నారని విమర్శలు
- దీనిని తామే ఎప్పటికైనా బయటపెడతామని సవాల్
- సిఎం రేవంత్ భాష పద్దతిగా లేదని ఘాటు వ్యాఖ్యలు





**హైదరాబాద్- నీలగిరివార్త**

రాష్ట్రంలో ఇద్దరు మంత్రులు వేల కోట్ల అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు . వారిపై ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థల నిఘా ఉందన్నారు. ఎప్పటికైనా ఆ ఇద్దరు రాష్ట్రమంత్రులు జైలుకెళ్లడం ఖాయమని సంచలన కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై కేంద్ర ప్రభుత్వం వద్ద అధారాలు ఉన్నాయన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొంతమంది మంత్రులు వేల కోట్ల భూములను అమ్ముకుంటున్నారని.. దీన్ని ఎప్పటికైనా

మిగతా 2వ పేజీలో..



# సీఎం కుర్చీ పరువు పోతోంది!

- సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడే భాష పట్ల పలువురు అసహనం
- బూతులతో పోటీపడుతున్నాడని ఎర్రోళ్ల శ్రీనివాస్ ఎద్దేవా
- నల్లమల బిడ్డగా పాలమూరుకు చేసిందేమిటని నిలదీత
- రేవంత్‌రెడ్డి భాష మార్చుకోవాలన్న మరో నేత చిరుమర్తి లింగయ్య
- అలానే ఉంటే ప్రజలు టైం చూసి బుద్ధి చెబుతారని హితబోధ





**హైదరాబాద్- నీలగిరివార్త :**

విలువలతో కూడిన రాజకీయాలు చెయ్యాలి. అలాంటి విలువలు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో లేవని.. రేవంత్ రెడ్డి బూతులతో పోటీపడుతున్నాడని ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి మాటలు చూస్తుంటే ముఖ్యమంత్రి కుర్చీ పరువు పోతుంది. రేవంత్ రెడ్డిలా మేము బూతులు మాట్లాడవచ్చు. కేసీఆర్ మాకు సంస్కారం నేర్పించారు. రియల్ ఎస్టేట్ రంగంలో మొత్తం బ్రోకర్ దందా జరుగుతుంది. కృష్ణా, గోదావరి జలాలను ఆంధ్రా ప్రాంతానికి తరలించుకొని పోతుంటే, జరుగుతున్న అన్యాయంపైన కేసీఆర్ మాట్లాడారు. కృష్ణార్జునులు అయిన కేటీఆర్, హరీష్ రావులనే కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేక పోతున్నారు. రేవంత్ రెడ్డి తీరు మార్చుకోవాలని హితవు పలికారు.కేసీఆర్ హయాంలో తెలంగాణను అభివృద్ధి చేసి చూపించాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అభివృద్ధి కుంటుపడింది. నల్లమల బిడ్డను అని చెప్పుకునే రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి అయిన తరువాత పాలమూరు జిల్లాకు ఏం చేశావో సమాధానం చెప్పు అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో

మిగతా 2వ పేజీలో..



## రేవంత్‌రెడ్డిది బజారు భాష

- బీఆర్ఎస్ నేత వేముల మండిపాటు
- అడ్డదిడ్డంగా మాట్లాడితే అబద్ధాలు నిజాలు కావని సూచన
- దమ్ముంటే కేసీఆర్ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్

2లో..

## టీబీజేపీ.. ప్రాజెక్టుల బాట!

- తెలంగాణ బీజేపీ మరో కీలక నిర్ణయం
- నీటి ప్రాజెక్టులపై అధ్యయనం కోసం ప్రత్యేక కమిటీ
- ప్రాజెక్టులను సందర్శించనున్న కమిటీ సభ్యులు
- నీటి కేటాయింపులపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమని ప్రకటన



**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణ బీజేపీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో నీటి ప్రాజెక్టులపై అధ్యయనం చేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే ప్రత్యేక కమిటీ వేసి ప్రాజెక్టులను సందర్శించనున్నారు టీబీజేపీ నేతలు. తెలంగాణ అసెంబ్లీలో నీటి కేటాయింపులపై చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు కేంద్ర ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌పై కమలం పార్టీ నేతలు షాకింగ్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి సెంటిమెంట్ రాజకీయాలు చేస్తున్నారని కాషాయపార్టీ నేతలు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓటీపీ రాజకీయాలు తెలంగాణలోచెల్లదంటూ స్పష్టం చేశారు. చేసిన తప్పు కప్పి పుచ్చుకోవ

మిగతా 2వ పేజీలో..

## నల్గొండ బీజేపీలో భగ్గుమన్న విభేదాలు

2లో..



## ఒడిషాలో భారీ ఎన్‌కౌంటర్

- మావోయిస్ట్ కీలక నేత గణేశ్ హతం
- మొత్తం నలుగురు మృతి చెందినట్లు వెల్లడి

**భువనేశ్వర్- నీలగిరివార్త :**

ఒడిశా కందమాల్ జిల్లా గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు పాకా హనుమంతు అలియాస్ గణేశ్ ఉయికే ఉన్నట్లు

మిగతా 2వ పేజీలో..

## దేశ ప్రగతికి పునాది వేసిన వ్యక్తి వాజ్‌పేయి

- వాజ్‌పేయ్ చొరవతోనే జాతీయ రహదారులకు మహర్దశ
- రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన
- వాజ్‌పేయ్ అంటే ఒక చరిత్ర... యుగపురుషుడు
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి- నీలగిరివార్త :**దేశ ప్రగతికి గట్టి పునాది వేసిన వ్యక్తి దివంగత ప్రధాని వాజ్‌పేయి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మనం జాతీయ రహదారులపై తిరుగుతున్నామంటే ఆద్యుడు వాజ్‌పేయి అని కొనియాడారు. పీపీపీ విధానంలో దేశం అభివృద్ధి చెందుతుందని ఆలోచించి.. ఆచరణలో పెట్టిన వ్యక్తి వాజ్‌పేయి అని వెల్లడించారు. రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, మౌలిక వసతులు కల్పన వంటివి ఏర్పాటు చేసి సంపదను సృష్టించిన వ్యక్తి వాజ్‌పేయి అని తెలిపారు. ఈరోజు ఒక చరిత్ర..ఒక యుగ పురుషుడు పుట్టినరోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గురువారం నాడు అటల్ - మోడీ సుపరిపాలన యాత్ర ముగింపు సభలో సీఎం మాట్లాడుతూ..

మిగతా 2వ పేజీలో..



## గొప్ప పరిపాలనాదక్షులు వాజ్‌పేయ్

- మాజీ ప్రధానిని కీర్తించిన కేంద్ర మంత్రి కిషన్ జీ
- అటల్ జీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి మంచి వక్త, మంచి పరిపాలనా దక్షుడు, విలువలు కలిగిన మహా నేత అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొనియాడారు.అటల్ జీ 101వ జన్మదినం సందర్భంగా దేశమంతా ఉత్సవాలు కార్యక్రమాలు

మిగతా 2వ పేజీలో..

## విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం

### మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆగ్రహం

**సిద్దిపేట- నీలగిరివార్త :**

అనాథ విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో ఈ దరిద్రపుగొట్టు ప్రభుత్వం ఉన్నదని సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా సిద్దిపేటలో ఆనాథవిద్యార్థులతో మాట్లాడేందుకు హరీశ్‌రావు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎంపై విమర్శలు వర్షం గుప్పించారు. గురుకులాలు, కస్తూర్బా పాఠశాలల విద్యార్థుల మెస్ బిల్లులు,



కాస్మటిక్ చార్జీలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. రేవంత్ సర్కారు కమిషన్‌ల సర్కారు అని, కమిషన్‌లు లేకుండా ఏ పనీ చేయడం లేదని

మిగతా 2వ పేజీలో..

## తెలంగాణలో క్రిస్మస్ శోభ

- చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు
- మెదక్ చర్చికి వేలాదిగా భక్తుల రాక
- హైదరాబాద్ చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పలు చర్చిల్లో క్రిస్మస్ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో మొదలయ్యాయి. ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చర్చి పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. క్రిస్మస్ వేడుకల ప్రారంభ సూచకంగా చర్చిలో



ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బుధవారం అర్థరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి చుట్టూ శిలువ ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. శిలువను ముందు ఉంచి క్రైస్తవులు ప్రార్థనా గీతాలు ఆలపిస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ ఊరేగింపు సందర్భంగాచర్చి ప్రాంగణాలు ఆధ్యాత్మిక సందేశాలతో మార్మోగాయి. 'శాంతి, ప్రేమ, సోదరభావం' అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ఈ కార్యక్రమం సాగింది. క్రిస్మస్ వేడుకల ప్రారంభ ఆరాధనకు పలు చర్చిలకు క్రైస్తవులు

మిగతా 2వ పేజీలో..



## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

- నిందితులందరినీ పిలిచి విచారించిన సిట్
- పెన్‌డ్రైవ్ డేటా ఆధారంగా ప్రశ్నల వర్షం

**హైదరాబాద్- నీలగిరివార్త :**

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితులందరినీ సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. ప్రణీత్‌రావు, భుజంగరావు,

మిగతా 2వ పేజీలో..

# ఉమ్మడి ఎపిలో దోపిడీ పునరావృతం

- జలదోపిడీ జరుగుతున్న పట్టించుకోని ప్రభుత్వం
- మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి విమర్శలు



**సూర్యాపేట- నీలగిరివార్త :** సమైక్యాంధ్రలో మాదిరిగానే జల దోపిడీ మొదలైందని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో విచిత్ర పరిస్థితి నెలకొందని, కృష్ణ గోదావరి నీళ్లు దోపిడికి గురవుతూ హక్కులకు భంగం వాటిలోతోందని అన్నారు. ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, అదేందని అడిగిన వారిపై ఎదురుదాడికి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అనుభవం లేదని కేసీఆర్ ఏదైనా చెబితే పాజిటివ్‌గా తీసుకోకుండా ఎదురుదాడి చేస్తున్నారని జగదీశ్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ లక్ష మందితో సభపెడితే కృష్ణ జలాలపై శాసనసభలో తీర్మానం చేశారని చెప్పారు. బనకచర్లపై కూడా అంతే నిర్లక్ష్యంగా వ్యవహరిం చారని, ఎదిరించి ఉద్యమం చేపడతామంటే దిగి వచ్చారని అన్నారు. కృష్ణా నదికి చంద్రబాబు గండి కొట్టే ప్రయత్నం చేస్తున్నడని, ఇరిగేషన్ మంత్రి అవగాహన లోపంతో, తెలివి తక్కువ తనంతో 40 టీఎంసీలకు ఒప్పుకొని ఉత్తరం రాసిండని చెప్పారు.90 టీఎంసీల నీటిని మహబూబ్‌నగర్ రంగారెడ్డిలకు అందించేందుకు గతంలో 27 వేల కోట్లు ఖర్చుపెట్టామని, మిగిలిన పది శాతం పనులు పూర్తి చేయకుండా 40 టీఎంసీలకు ఒప్పుకుని మహబూబ్‌నగర్ రంగారెడ్డి జిల్లాలకు అన్యాయం చేసింద్రని జగదీశ్ రెడ్డి అన్నారు. కేసీఆర్ గంటపాటు నీళ్లపై జరుగుతున్న అన్యాయాన్ని వివరించాడని, ఎవరిపై విమర్శ చేయలేదని చెప్పారు. చంద్రబాబు, నరేంద్ర మోడీ రాష్ట్రాన్ని కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నరని ఆరోపించారు.మోడీ, చంద్రబాబులు రేవంత్‌రెడ్డి అవసరమని, ప్రజలకు అవసరం లేదని జగదీశ్‌రెడ్డి అన్నారు. మోదీ, చంద్రబాబుల కోసం ప్రజల గొంతు ఎండబెడతామంటే ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్.. ప్రభుత్వం తోలు తీస్తా అన్నారని, స్ట్రీట్ ఫెలోస్ గురించి మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. రేవంత్ గురించి తాము కూడా నోటికొచ్చినట్లు మాట్లాడగలమని, కానీ ఆ భాషను తాము మాట్లాడమని అన్నారు. రేవంత్ రెడ్డిది కంపు నోరని, మురికి కాలువ కంపు కంటే అధ్వాన్నమని విమర్శించారు. రేవంత్‌ది ఏ కోశాన కూడా కేసీఆర్ స్థాయి కాదని జగదీశ్‌రెడ్డి అన్నారు. రేవంత్ కేసీఆర్ కాలి గోటికి కూడా సరిపోడని, ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చే మాటలు మాట్లాడుతున్నడని విమర్శించారు. ముఖ్యమంత్రి సోయి తెచ్చుకొని మాట్లాడాలని, సాధారణ ఎన్నికలు వస్తే ప్రజలే రేవంత్ రెడ్డిని బండరాళ్లు కట్టి మున్సిపల్ చెత్త పారేసినట్లు మూసిలో పడవేస్తరని అన్నారు. కేసీఆర్‌కు సమాధానం చెప్పలేక బూతు మాటలు మాట్లాడుతుండని మండిపడ్డారు. కేసీఆర్ ప్రజల్లోకి వస్తుంటే భయం ఎందుకు..? దమ్ముంటే కేసీఆర్ ప్రశ్నకు సమాధానం చెప్పు అని సవాల్ చేశారు.నువ్వు, నీ పోలీసులు అధికారులతో ఎన్ని పన్నాగాలు పన్నినా టీఆర్ఎస్ సైనికులు అద్భుతమైన పోరాటంతో గెలుపొందారని జగదీశ్‌రెడ్డి అన్నారు. 'కేసీఆర్ నీ బండారం బయటపెడతాడని బూతులు మాట్లాడుతున్నవ్.. నువ్వు ఎంత దిగజారినా మేం ఆ స్థాయికి రాము' అని ఎద్దేవా చేశారు. దొంగ రాతలు రాస్తూ కుటుంబాలను ఇబ్బందులు పెడుతున్న మీకు ప్రజల చేతుల్లో శిక్ష పడుతుందని అన్నారు.

## నల్గొండ జిల్లా బీజేపీలో భగ్గుమన్న విభేదాలు

- సర్పంచ్‌లకు సన్మానం విషయంలో వివాదం
- పరస్పరం దాడులకు తెగించిన ఇరు వర్గాలు



**నల్గొండ - నీలగిరివార్త :** నల్గొండ జిల్లాలో బీజేపీలో విభేదాలు భగ్గుమన్నాయి. రెండు వర్గాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. జిల్లాలో పార్టీ తరపున గెలిచిన 17 మంది సర్పంచ్‌లకు సన్మానం చేసే విషయంలో తలెత్తిన వివాదం ఘర్షణకు దారి తీసింది. ఈ క్రమంలో బీజేపీ నేత పిల్లి రామరాజుపై ఓ వర్గం దాడి చేసింది. దాంతో జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డిపై మరో వర్గం దాడికి పాల్పడింది. ఈ ఘర్షణ గురించి తెలిసి బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. అదేవిధంగా పోలీసులు కూడా అక్కడ భారీగా మోహరించారు. మరోవైపు ఈ కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులు, ఫొటోగ్రాఫర్ల కెమెరాలను కొందరు నేతలు లాక్కుని డేటాను డిలీట్ చేశారు. అందుకు నిరసనగా జర్నలిస్టులు బీజేపీ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు. ఈ క్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు క్షమాపణ చెప్పడంతో జర్నలిస్టులు ఆందోళన విరమించారు.

## రేవంత్ సర్కార్‌కు హైకోర్టు నోటీసులు!

**గ్రేటర్‌లో విలీనాలు... హైకోర్టు ఆదేశాలు**

**హైదరాబాద్- నీలగిరివార్త:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్ట సవరణకు సంబంధించిన వివాదంలో తెలంగాణ హైకోర్టు.. రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. పలు మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీన చేయడానికి జారీ చేసిన ఆర్డినెన్స్‌ను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టి హైకోర్టు.. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. పిటీషన్‌లో ప్రధానంగా తుక్కుగూడ మున్సిపాలిటీని జీహెచ్ఎంసీలో విలీనం చేయడాన్ని సవాల్ చేస్తూ అభ్యంతరాలు వ్యక్తం చేశారు. పిటీషనర్ అభిప్రాయాలు తీసుకోకుండా మరుసటి చర్యలు తీసుకున్నారన్నది ప్రధాన వాదన. దీనిపై ప్రభుత్వం తరపున కౌంటర్‌ను దాఖలు చేయాలంటూ హైకోర్టు ఆదేశించింది.

## బాజారు భాషతో రాష్ట్ర పరువు పోతోంది: వేముల



**నిజామాబాద్- నీలగిరివార్త :** బజారు భాషతో సిఎం రేవంత్ రెడ్డి తన పరువును తనే తీసుకుంటున్నాడని మాజీమంత్రి,బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అన్నారు. హుందగా ఉండాల్సిన వ్యక్తి ఇలా నీచానికి దిగజారితే ఎలా అన్నారు. అడ్డదిడ్డంగా మాట్లాడటం కాదు.. దమ్ముం టే నీళ్ల వాటాలపై కేసీఆర్ సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని అంటూ మాజీమంత్రి సవాల్ విసిరారు. తమకు కూడా ఇలాంటి భాష వస్తుందని, అప్పుడు కాంగ్రెస్ వాళ్లు తట్టుకోలేరని ఆయన హెచ్చరించారు.

## రేవంత్ రెడ్డి భాష మార్చుకో

**మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హితవు**

**హైదరాబాద్- నీలగిరివార్త:** సిఎం రేవంత్ రెడ్డి భాష మార్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హితవు పలికారు. బూతుల పురాణం మాట్లాడడమే సరిపోతుందని, కేసీఆర్ ప్రెస్ మీట్ పెట్టగానే రేవంత్ రెడ్డికి లాగు తడిచి పోయిందన్నారు.. అందుకే నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నాడని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డికి దమ్ము ఉంటే వైన్స్ లు బంద్ చేయాలి. రేవంత్ రెడ్డి ఇంట్లో ఉండే బంధువులు మందు తాగడం లేదా అని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ ఉన్నంత కాలం దేశంలో కాంగ్రెస్ పార్టీ ఖతం కావడం ఖాయం అన్నారు.

## క్రిస్మస్ ప్రార్థనల్లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ - నీలగిరివార్త :** దిల్లీలోని కెథెడ్రల్ చర్చ్ ఆఫ్ రిడెంప్షన్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. . ఈ సందర్భంగా కొందరు క్రైస్తవులతో కలిసి ఆయన ప్రార్థనలు చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలను మోదీ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. దీనికి ముందు ఆయన ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు బోధనలు సమాజంలో సామరస్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఇక, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రీస్తు సందేశం బలమైన సమాజాన్ని నిర్మిస్తోందన్నారు. యేసుక్రీస్తు బోధనలు శాశ్వత శాంతిని నెలకొల్పడంతో పాటు మానవుల మధ్య బంధాలను బలోపేతం చేస్తాయన్నారు.

## గొప్ప పరిపాలనాదక్షులు వాజ్‌పేయ్

మొదటిపేజీ తరువాయి..

జరుపుకుంటున్నామని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ ప్రధాని , భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కేంద్రమంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు . అనంతరం మాట్లాడుతూ.. ఒక్క ఓటు తేడా ఉంటే నైతిక విలువలకు కట్టుబడి రాజీనామా చేసి ప్రధాని పదవిని తృణ ప్రాయంగా వదులుకున్న మహోన్నతమైన నేత అటల్ జీ అని అన్నారు. భారతదేశ రక్షణ కోసం ఎంతో కృషి చేసి సుపరిపాలన అందించిన నేత అని తెలిపారు. సర్వ శిక్ష అభియాన్ పేరుతో విద్యాలయాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేశారని చెప్పారు.. పేద ప్రజల పక్షాన నిలిచి వారి అభ్యుదయం కోసం అనేక సంస్కరణలు తీసుకోచ్చిన నేత అటల్ అని అన్నారు. ఆయన ప్రసంగాలు, వ్యక్తిత్వం దేశ యువతకు మార్గదర్శిగా నిలిచాయన్నారు. పాకిస్థాన్ వెన్నుపోటు పొడిస్తే తిరిగి పాక్‌కు మూడు చెరువుల నీళ్ళు తాగించి పాక్‌ను మట్టికరిపించిన ఘనత అటల్‌కు దక్కుతుందని చెప్పుకొచ్చారు. ఒక దేశం నుండి మరొక దేశానికి.. ఢిల్లీ నుంచి లాహోర్‌కు బస్‌లో వెళ్లిన మొదటి ప్రధాని మోదీ అని తెలిపారు. స్వర్ణ చతుర్భుజి పేరుతో దేశ వ్యాప్తంగా రోడ్ల విస్తరణ చేసిన ఘనత ఆయనది అని అన్నారు. దేశ ప్రగతిలో తనదైన ముద్ర వేసుకున్న మహానుభావుడన్నారు. దేశ యువతకు అటల్ జీ జీవితం ఒక స్ఫూర్తి అనితెలిపారు. నేడు వాజ్‌పేయికు యావత్ దేశం ఘనంగా నివాళి అర్పిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## ఇద్దరైతే జైలుకే!

మొదటిపేజీ తరువాయి..

బయటపెడతామని హెచ్చరించారు. ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులు జైలుకెళ్లడం ఖాయమని ఆయన చెప్పారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేసీఆర్ మీద రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష సరైంది కాదన్నారు. ఇకపోతే ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు మాట్లాడే ముందు జాగ్రతగా ఉండాలని.. అంతేకానీ ఇలా దిగజారి మాట్లాడితే ఆ పదవికి ఉన్న గౌరవం తగ్గుతుందని బండి సంజయ్ హితవు పలికారు. మాజీ సీఎంపై రేవంత్ రెడ్డి వాడిన భాషమీదే తెలంగాణలో ప్రస్తుతం తీవ్ర చర్చ జరుగుతోందన్నారు. నీటి వాటాల అంశంలో తప్పు చేసిందే కేసీఆర్ అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి , మాజీ సీఎం కేసీఆర్ లపై కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అప్పుడు రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగిందని.. నీటి పంపకాల అంశంలో అప్పట్లో తాను చేసిన వ్యాఖ్యలను ఓ ఐఏఎస్ అధికారి ట్వీట్ చేశారని గుర్తుచేశారు. కృష్ణా జలాల అంశంలో కేసీఆర్ తప్పుడు నిర్ణయాల వల్లే ఇందంతా జరిగిందని విమర్శించారు. అనేకసార్లు అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేసీఆర్ తప్పించుకున్నారన్నారు. కేసీఆర్‌ను రేవంత్ తిట్టడం వెనక సింపతీ పెంచే కుట్ర దాగుందని.. కానీ ఇందుకోసం మరీ ఇంత జుగుప్సాకరమైన భాష అవసరం లేదన్నారు. తెలంగాణాకు పట్టిన పెద్ద శని కేసీఆర్ కుటుంబమని బండి ధ్వజమెత్తారు. కేసీఆర్ శని కాబట్టే ప్రజలు ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశారని కామెంట్స్ చేశారు. కాళేశ్వరం స్కామ్ నుంచి తప్పించుకోవడానికే కేసీఆర్ కృష్ణా జలాల అంశాన్ని కొత్తగా తెరమీదకు తెచ్చారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం లాగే రేవంత్ రెడ్డి సర్కార్ కూడా పనిచేస్తోందని ఆయన ఆరోపించారు. అప్పుడు పథకాల అమలుపై ప్రజలు నిలదీస్తారని కేసీఆర్ కొత్త అంశాలను తెరపైకి తెచ్చేవారని.. ఇప్పుడు రేవంత్ సైతం అదే డ్రామా ఆడుతున్నారని కేంద్రమంత్రి విమర్శించారు. కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు మాజీ సీఎం కేసీఆర్‌కు లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు దృష్టి మళ్లించడానికి కృష్ణా జలాల అంశం కేసీఆర్ లేవనెత్తుతున్నారని విమర్శించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా తానే అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టించా అని చెప్పారు. ఇక కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేయడాన్ని బండి సంజయ్ తప్పుబట్టారు. కేసీఆర్‌పై సీఎం రేవంత్ మాట్లాడిని భాష సరికాదన్నారు. సీఎం తన భాషపై పునరాలోచన చేయాలి. ప్రతీ వ్యక్తి సుఖ సంతోషాలతో ఉండాలని హిందూ ధర్మం కోరుకుంటుంది. కేసీఆర్ కుమారుడు అహంకారం తలకెకినట్టు మాట్లాడుతారు. గతంలో కేసీఆర్ మాట్లాడితే మేము ఖండించాం. సీఎం రేవంత్ మాట్లాడిన తీరు ఆయనకే నష్టం' అని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. 'తెలంగాణకు నంబర్ వన్ ద్రోహి కేసీఆర్. కృష్ణా జలాల విషయంలో కేసీఆర్ ఏమీ చేశారో ఆధారాలతో సహ బయట పెట్టింది ముందు నేనే. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకే ఒప్పందం చేసుకున్నారు. ముదుపుల కోసం 575 టీఎంసీలు అడగలేదు. కేసీఆర్‌కు కృష్ణా జలాల గురించి మాట్లాడే హక్కు లేదు. అప్పుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా నేనే అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టించాను. కాళేశ్వరం స్కాం నుంచి దృష్టి మరల్చేందుకు కేసీఆర్ కృష్ణ జలాలు ఇష్యూ తెరపైకి తెస్తున్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్, కేసీఆర్ మధ్య ఏం ఒప్పందం జరిగిందో చెప్పాలి. కేసీఆర్ కుటుంబమే తెలంగాణకు పెద్ద శని. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం' అని బండి సంజయ్ పేర్కొన్నారు.

## తెలంగాణలో క్రిస్మస్ శోభ

మొదటిపేజీ తరువాయి..

భారీగా తరలివచ్చారు. మెదక్‌లోని ప్రసిద్ధ సీఎస్ఐ చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. చర్చి చుట్టూ శిలువ ఊరేగింపు, ప్రత్యేక ప్రార్థనలతో వేడుకలు ఆరంభించారు. మొదటి ఆరాధనకు భక్తులు భారీగా పాల్గొన్నారు. దైవ సందేశాన్ని ఇన్‌చార్జి బిషప్ రెవరెండ్ రూబిన్ మార్క్ వినిపించారు. ఆయన ప్రసంగంలో ఏసు క్రీస్తు జన్మ వెనుక ఉన్న అసలు సందేశాన్ని వివరించారు. ప్రేమ, క్షమ, త్యాగం, మానవత్వం వంటి విలువలు ఈ ప్రపంచానికి ఎంత అవసరమో ఆయన తన ఉపన్యాసంలో స్పష్టంగా చెప్పారు. సమాజంలో పెరుగుతున్న ద్వేషం, అసహనం మధ్య క్రిస్మస్ పండుగ మనకు శాంతి మార్గాన్ని చూపుతుందని ఆయన పేర్కొన్నారు. సికింద్రాబాద్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. భారీగా క్రైస్తవులు తరలి రావడంతో భద్రతా ఏర్పాట్లను కూడా కట్టుదిట్టం చేశారు. చర్చి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్వచ్ఛంద సేవకులు సహాయం అందించారు. హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. సిటీలోని పలు చారిత్రాత్మక చర్చిలలో క్రిస్టియన్స్ ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారు. క్రైస్తవుల రాకతో మియపూర్ కల్వరి టెంపుల్ కిటకిటలాడింది. కల్వరి టెంపుల్‌లో ఈ ఒక్కరోజే 5 లక్షల మందికి పైగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేయనున్నారు. సికింద్రాబాద్, అబిడ్స్‌లోని చారిత్రాత్మక చర్చిలలో తెల్లవారుజాము నుంచే క్రిస్మస్ సందడి నెలకొంది. మంచిర్యాల జిల్లాలోని మందమర్రి, రామకృష్ణపూర్ సీఎస్ఐ, సీయోను, పెంతేకొస్తు చర్చిలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు తెలంగాణ కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరయ్యారు.

## దేశ ప్రగతికి పునాది వేసిన వ్యక్తి వాజ్‌పేయి

మొదటిపేజీ తరువాయి..

శత జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్నరోజును.. ప్రజా రాజధాని, దేవతల రాజధాని అమరావతిలో జరుపుకోవడం సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. దేవతల రాజధాని ఏ విధంగా ఉందో ఊహించుకుంటున్నారన్నారు. అమరావతిని ప్రపంచం మొత్తం గుర్తు పెట్టుకునేలా చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ ప్రాంత రైతులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని.. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా 33వేల ఎకరాల భూమిని 29వేల మంది రైతులు ఒక్క రూపాయి తీసుకోకుండా ఇచ్చారని తెలిపారు. అటువంటి స్ఫూర్తిని ఇచ్చిన రైతులకు శిరస్సు వంచి నమస్కారాలు తెలియచేస్తున్నట్లు చెప్పారు. అమరావతిలో ఒక చరిత్రను సృష్టించే విధంగా వాజ్‌పేయి విగ్రహం ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఈనెల 11 నుంచి అటల్ మోదీ సురిపాల యాత్రను ప్రారంభించారని తెలిపారు. అమరావతిలో 14 అడుగుల వాజ్‌పేయ్ విగ్రహాన్ని ఆవిష్కరించామని సీఎం తెలిపారు. శాశ్వతంగా ప్రజలకు గుర్తుండిపోయేలా ఈ స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. దేశానికి సుపరిపాల యాత్రను పరిచయం చేసిన వ్యక్తి వాజ్‌పేయి అని.. అందుకే మోదీ డిసెంబర్ 25న గుడ్ గవర్నెన్స్ డేగా ప్రకటించారన్నారు. ఆరోజు వాజ్‌పేయి, నేడు మోదీ విలక్షణమైన వ్యక్తిత్వం, చరిత్రను తిరగరాసే నాయకత్వం వారిలో ఉందని చెప్పుకొచ్చారు. తనకు ఎప్పుడూ స్ఫూర్తిని ఇచ్చే నేత ఎన్టీఆర్ అని అన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులోకీలక పరిణామం

మొదటిపేజీ తరువాయి..

రాధాకిషన్‌రావు, తిరుపతన్నలను పిలిచిన సిట్.. వారిని విచారించింది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ గురువారంతో ముగియనుండటంతో అందిరితో కలిపి దర్యాప్తు చేస్తోంది సిట్. అందులోభాగంగా ఇప్పటికే సిట్ అధికారి రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝూ సిట్ ఆఫీసుకు చేరుకున్నారు. ప్రభాకర్ రావు 14 రోజుల విచారణ ముగియనుండగా.. శుక్రవారం 10 గంటలకు పోలీస్ కస్టడీ నుంచి విడుదల కానున్నారు. అయితే.. 14 రోజుల కస్టడీలో ప్రభాకర్‌రావు ఏం చెప్పారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి అనేక ప్రశ్నలకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సమాధానం చెప్పనట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఈ కేసుకు సంబంధించి పెన్ డ్రైవ్‌ను సిట్ అధికారులు కీలక ఆధారంగా భావించారు. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన కాలంలో పెన్ డ్రైవ్‌లో ట్యాపింగ్ వివరాలు స్టోర్ చేసినట్లు సిట్ గుర్తించింది. ఈ పెన్ డ్రైవ్ డేటాను ప్రభాకర్ రావు ముందు పెట్టి మరీ విచారించింది సిట్. అయితే 6 వేల ఫోన్ నెంబర్లు ఉన్నప్పటికీ పెన్‌డ్రైవ్‌పై ప్రభాకర్ రావు ఎలాంటి జవాబు ఇవ్వనట్లు సమాచారం.

## సీఎం కుర్చీ పరువు పోతోంది!

మొదటిపేజీ తరువాయి..

మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే. కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కాబోతున్నాడు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో చివరి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాసి పెట్టుకోండి. జేజమ్మ దిగి వచ్చిన బీఆర్ఎస్ పార్టీనీ ఏం చెయ్యలేరని ధీమా వ్యక్తం చేశారు.

## టీబీజేపీ.. ప్రాజెక్టుల బాట!

మొదటిపేజీ తరువాయి..

డానికి కేసీఆర్ కేంద్ర ప్రభుత్వంపై నెపం పెడుతున్నారని ధ్వజమెత్తారు. గతంలో కృష్ణా జలాల్లో 299 టీఎంసీల నీటి కోసం ఒప్పుదం చేసింది ఎవరనీ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు కమలం పార్టీ నేతలు. తెలంగాణకు నీటి వాటాలో అన్యాయం చేసింది కేసీఆరేనని ఆరోపిస్తున్నారు. ఇన్నాళ్లు ఫాంహౌస్‌లో ఉన్న కేసీఆర్ ఇప్పుడు బయటకు వచ్చి ఓటీపీ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఇప్పుడు తెలంగాణకు సరైన నీటి వాటా తీసుకురావడంలో విఫలం అవుతోందని మండిపడ్డారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా గతంలో కృష్ణా నీటిని తరలించుకు పోతుంటే కాంగ్రెస్ నేతలు ఎందుకు నోరు మెదపలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఇదే అంశంపై తమ వాదనను బలంగా వినిపిస్తామని బీజేపీ నేతలు స్పష్టం చేశారు. ఇప్పటికే నీటి వాటాలో తెలంగాణకు జరిగిన అన్యాయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చామని బీజేపీ నేతలు ప్రస్తావించారు. రాబోయే రోజుల్లో తెలంగాణకు బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన అన్యాయంపై సమగ్ర సమాచారం అందిస్తామని బీజేపీ నేతలు హెచ్చరించారు.

## ఒడిషాలో ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు వెల్లడించారు.ఆయనపై రూ.1.10 కోట్ల రివార్డు కూడా ఉందని తెలిపారు.హనుమంతు స్వస్థలం తెలంగాణలోని నల్గొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామం అని అధికారులు తెలిపారు. మరోవైపు ఘటనాస్థలిలో ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మావోయిస్టుల కోసం గాలింపు కొనసాగుతోంది. పాక చంద్రయ్య, పాపమ్మ దంపతుల ఆరుగురు సంతానంలో గణేష్ మొదటివారు.

## విద్యార్థులకు తిండిపెట్టలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

ఆరోపించారు. విద్యార్థులు కమిషన్‌లు ఇచ్చుకోలేరు కాబట్టే మెస్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలు పెండింగ్‌లో పెట్టినట్టున్నరని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలను వెంటనే చెల్లించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సీఎం గ్రీన్ ఛానెల్ పెట్టి విద్యార్థులకు బిల్లులు ఇప్పిస్త అన్నడని, కానీ ఇంతవరకు బిల్లు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతయని, చేతలు మాత్రం గడప కూడా దాటవని ఎద్దేవా చేశారు. విద్యార్థులకు సకాలంలో బిల్లులు ఇవ్వకపోతే తోలు వలుస్తా, తోడ్కలు తీస్తా అని రేవంత్‌రెడ్డి గొప్పలు మాట్లాడిండని, అయినా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. 'నువ్వే ముఖ్యమంత్రివి, నువ్వే విద్యాశాఖ మంత్రివి.. అయినా మెస్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీలు పెండింగ్‌లో ఉన్నయ్. మరె ఇప్పుడు ఎవరి తోడ్కలు తియ్యాలె..?' అని ప్రశ్నించారు. చిల్లర మాటలు మాట్లాడుతూ విద్యార్థులకు సరిగా భోజనం పెట్టని సీఎం రేవంత్‌రెడ్డిని చెట్టుకు కట్టేసి, లాగులో తొండలు జొరగొట్టాలని హరీశ్‌రావు అన్నారు. రేవంత్‌రెడ్డి తోడ్కలు తీసే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు. కేసీఆర్ గంట ప్రెస్ మీట్ పెడితే.. సీఎంకు, కాంగ్రెస్ నేతలకు లాగులు తడుస్తున్నయని ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ తీరుపై ప్రెస్‌మీట్‌లో కేసీఆర్ అడిగిన ఒక్క ప్రశ్నకు కూడా రేవంత్‌రెడ్డి, ఆయన పార్టీ నేతలు సమాధానం చెప్పలేకపోయారని విమర్శించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

శుక్రవారం

26.12.2025


## రుద్రవరం గ్రామంలో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో వార్డు సభ్యులకు సన్మానం

- జాతీయ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు నీరటి శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ రుద్రవరం గ్రామంలో జాతీయ మాల మహా నాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు నీరటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్ను కోబడిన 8వ వార్డు సభ్యులు ఏరగోక్కుల రేవతి భర్త బాలయ్య ని మరియు 10వ వార్డు సభ్యులు వంకాయల మహేశ్వర్ ని ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నీరటి.కిరణ్ కుమార్ మరియు కుల పెద్దలు కుల సభ్యులు పాల్గొన్నారు.



## ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్ట్ ను సందర్శించిన డైరెక్టర్లు..!!

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 25 :**

ఎన్టీపీసీ సంస్థ కు చెందిన ఐదుగురు స్వతంత్ర్య డైరెక్టర్లు గురువారం రామగుండం ఎన్టీపీసీ,తెలంగాణ సూపర్ థర్మల్ ప్రాజెక్ట్ లో పర్యటించారు. పర్యటనలో భాగంగా ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్రాజెక్టు, రామగుండం యూనిట్7, తెలంగాణ ప్లాంట్‌లను పరిశీలించి, రామగుండం హెరిటేజ్ సెంటర్‌ను సందర్శించారు. స్టేషన్‌లో అమలు చేస్తున్న ఆపరేషనల్ సమర్థత, భద్రతా ప్రమాణాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలను డైరెక్టర్లు ప్రశంసించారు. అనంతరం ఎన్టీపీసీ రామగుండం టౌన్‌షిప్ లోని, ఆయుష్ వాటికలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. సుస్థిర అభివృద్ధి పట్ల ఎన్టీపీసీ నిబద్ధతకు ఇది నిదర్శనమని వారు కొనియాడారు.కార్యక్రమంలో స్వతంత్ర్య డైరెక్టర్లు అనిల్ కుమార్ త్రిగునాయత్,అనిల్ కుమార్ గుప్త,పంకజ్ గుప్త,గాయత్రీ దేవి,సుశిల్ కుమార్ చౌదరి,తో పాటు ప్రాజెక్ట్ ఈడీ చందన్ కుమార్ సమాంత తది తరులు ఉన్నారు.





## ప్రజాసేవలో నూతన అధ్యాయం: రక్షక భటులను గౌరవించిన మల్లయ్యపల్లి గ్రామ ప్రతినిధులు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండల పరిధిలోని మల్లయ్యపల్లి గ్రామ సర్పంచ్ ఎరాపుల లక్ష్మి మైసయ్య, ఉపసర్పంచ్ పైతర రాజు మరియు గ్రామ పెద్దలు గురువారం ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న డీఎస్పీ శ్రీనివాస్, సీఐ రాజారెడ్డి, ఎస్ఐ బొజ్జ మహేష్, ఏఎస్ఐ దేవ గౌడ్ మరియు ఎస్ఎస్ఐ సుబ్రహ్మణ్య చారిలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి మరియు ప్రజల భద్రత విషయంలో పోలీస్ శాఖతో ఎల్లప్పుడూ సమన్వయంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. నూతన పాలకవర్గ సంకల్పాన్ని పోలీస్ అధికారులు అభినందిస్తూ, గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తమ పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. అధికారుల పట్ల గ్రామ ప్రతినిధులు చూపిన ఈ గౌరవం స్థానికంగా చర్చనీయాంశమైంది.



# కుత్బుల్లాపూర్ నియోజక వర్గం "మున్నూరు కాపు సంఘం"

## - నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించిన

## - బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 129 - సూరారం డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీ కమ్యూనిటీ హాల్ నందు కుత్బుల్లాపూర్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర కాలమాని ఆవిష్కరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై 2026 సంవత్సర క్యాలెం డర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నా రాజకీయ జీవితంలో నా వెంట ఉండే మూడు సార్లు గెలిపించడంతో పాటు 2023 ఎన్నికల్లో భారీ మెజారిటీతో నేను గెలవడంతో కీలక పాత్ర పోషించిన మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి, అభ్యున్నతికి కట్టుబడి ఉన్నానని, రానున్న రోజుల్లో సంఘం భవన నిర్మాణానికి ప్రయత్నిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ శంభీ పూర్ కృష్ణ, మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్, కాచిగూడ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు - మణికొండ వెంకటేశ్వరరావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బూరుగుబావి హనుమంతరావు, జిల్లా యూత్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ అధ్యక్షులు బూరుగు లక్ష్మీనారాయణ, సలహాదారులు సగ్గిడి కృష్ణ, షామీర్పేట్ నర్సింగరావు, లింగమూర్తి, ఉపాధ్యక్షులు సాయిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాజేంద్ర, కోశాధికారి జంగిటి రవి, మున్నూరు కాపు సంఘం సభ్యులు, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గాం అభివృద్ధికి నాంది పలికిన మనాలి ఠాగూర్

## - షష్యశ్యామల గ్రామంగా టిటిఎస్ అంతర్గాం: సర్పంచ్ రవి నాయక్





**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 25 :**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టిటిఎస్ అంతర్గాం గ్రామపంచాయతీ పరిధిలో రోడ్ల ఇరుపక్కల పెరిగిన పిచ్చి మొక్కలు, పొదలను తొలగించే జంగల్ కటింగ్ పనులకు గురువారం ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఆంబోతు రవి నాయక్ స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ బ్లేడు ట్రాక్టర్ ద్వారా రోడ్డు పక్కన ఉన్న పొదలు, పిచ్చి మొక్కలను చదును చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆంబోతు రవి నాయక్ మాట్లాడుతూ "స్వచ్ఛమైన అంతర్గాం గ్రామమే నా ప్రధాన లక్ష్యం. రాబోయే రోజుల్లో టిటిఎస్ అంతర్గాం గ్రామాన్ని సుందరంగా, అభివృద్ధి పథంలో నడిపిస్తూ షష్యశ్యామల గ్రామంగా తీర్చిదిద్దుతాను" అని స్పష్టం చేశారు.గ్రామ అభివృద్ధి పనుల్లో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మనాలి ఠాగూర్, సర్పంచ్ ఆంబోతు రవి నాయక్, ఉపసర్పంచ్ ఉష, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సోమిర్యగడి నూతన సారథిగా ప్రియాంక గణేష్ నాయక్: వైభవంగా 'కృతజ్ఞత అభినందన సభ'

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

సోమిర్యగడి గ్రామ సర్పంచ్‌గా మాలోత్ ప్రియాంక గణేష్ నాయక్ బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా గ్రామంలో ఘనంగా 'కృతజ్ఞత అభినందన సభ' నిర్వహించారు. ఈ వేడుకకు పలు గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, అందరి సహకారంతో సోమిర్యగడి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా ప్రియాంక గణేష్ నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు. సభ అనంతరం విచ్చేసిన అతిథులకు మరియు గ్రామ ప్రజలకు ఘనంగా విందు ఏర్పాటు చేశారు. నూతన సర్పంచ్‌కు గ్రామస్థులు ఘనస్వాగతం పలుకుతూ అభినందనల జల్లు కురిపించారు. ఈ కార్యక్రమం గ్రామస్తుల ఉత్సాహం, కోలాహలం మధ్య విజయవంతంగా ముగిసింది.




## గ్రామాభివృద్ధే లక్ష్యంగా సాగాలి వెల్లుట్ల సర్పంచ్ పటేల్ సాయిలుకు ఘన సన్మానం

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:**

ఎల్లారెడ్డి మండలంలోని వెలుట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా నూతనంగా ఎన్నికైన పటేల్ సాయిలును మాజీ జిల్లా పరిషత్ ప్రాంతీయ సభ్యుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, అంకితభావంతో పనిచేసి వెల్లుట్ల గ్రామాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలని కోరారు. సమిష్టి నిర్ణయాలతో గ్రామాభివృద్ధికి బాటలు వేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కిష్టయ్య, గంగా రెడ్డితో పాటు పలువురు గ్రామ పెద్దలు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



నీలగిరివార్త
సంపాదకీయం

# పరస్పర విమర్శలతో ఒరిగేదేమిటి?

తెలంగాణ రాజకీయాలు గమ్మత్తుగా సాగుతున్నాయి. కెసిఆర్ విమర్శలు, సిఎం రేవంత్ ప్రతి విమర్శలు జుగుప్సాకరంగా ఉన్నాయి. పరస్పర విమర్శలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రెండేళ్లు దాటినా కెసిఆర్, బిఆర్ఎస్ అవినీతి విచారణలు, చర్యల్లో ఒక్క అడుగు కూడా పడలేదు. విచారణల పేరుతో కాలయాపన తప్ప మరోటి కానరావడం లేదు. ఏతావాతా రాజకీయ నాయకుల అవినీతిని పరస్పరం భరించే ఒప్పందాలు జరిగాయా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. మొత్తానికి విభజన తరవాత తెలంగాణ దగా పడ్డదన్నది నిజం. అన్నింటికి మించి తెలంగాణ వ్యవహారాలను ప్రజలనుంచి దూరం చేసి మూడు పార్టీలు ఆటలాడుతు న్నాయి. కాంగ్రెస్ మీద బిఆర్ఎస్, బిఆర్ఎస్ మీద కాంగ్రెస్, ఈ రెండింటిపై బిజెపిలు విమర్శలు చేసుకోవడం పరిపటిగా మారింది. ప్రజలకు మంచి చేద్దామన్న ఆలోచన ఒక్కరికీ లేదు. రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేసి, మళ్లీమళ్లీ అప్పులు చేస్తున్నారు. అవసరం లేని ఖర్చులనే ప్రస్తావిస్తున్నారు. రాజకీయంగా తామే బలంగా ఉండాలని, తామే పాలించాలన్న ఆలోచన తప్ప మరోటి కానరావడం లేదు. కెసిఆర్ హయాంలో జరిగిన అప్పుల గురించి కెసిఆర్ కూడా మాట్లాడడం లేదు. జరిగిన తప్పులు, అప్పులకు ఎవ్వరు కూడా బాధ్యత వహించడం లేదు. ఇదంతా ప్రజల ఖర్మకు వదిలేశారు. ఇకపోతే కెసిఆర్ తనయ ఇప్పుడు స్వతంత్రంగా రాజకీయాలు చేస్తున్నారు. బిఆర్ఎస్ బహిష్కరించాక ఆమెకు ఇప్పుడి ప్పుడే జ్ఞానోదయం అవుతోంది. పదేళ్ల పాలనా కాలంలో తాను నిమిత్త మాత్రురాలినని అంటున్నారు. అన్నింటికి మంచి ఆమె ఎక్కడికి వెళ్లినా సమస్యలు స్వాగతిస్తున్నాయి. ఆమె ఇవన్నీ చూసి ఆశ్చర్యంతో పాటు క్షమాపణలు చెబుతున్నారు. తనతండ్రి పదేళ్ల కాలంలో బంగారు తెలంగాణ అన్నది జరగలేదని, గుర్తిస్తున్నందుకు ప్రజలకు కూడా తెలిసి వస్తోంది. పదేళ్ల పాలనో కెసిఆర్ తెలంగాణను ఆగం చేశారని, దోపిడీ చేశారని, ఎక్కడా అభివృద్ధి జరగలేదని కవిత పర్యటనల ద్వారా నిత్యం తెలుసుకుంటున్నాం. ఆనాడు నాకు ఎలాంటి అధికారం లేదని, ఒక్క టీచర్‌ను కూడాబదిలీ చేయించుకునే అవకాశం రాలేదని వలపోస్తున్నారు. బీఆర్ఎస్ నేతలపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో ఆమె ఇప్పుడు ఒక సంచలన నాయకురాలిగా మారారు. అయితే ఆమె ఆరోపణలు, విమర్శలు తండ్రి పార్టీని మరింతగా దెబ్బతీస్తా యన్నది నిజం. అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారుతాయన్నది కూడా అంతే నిజం. కాళేశ్వరం నుంచి కూకట్‌పల్లి భూకబ్జాల దాకా తీవ్ర ఆరోపణలు చేస్తూ ఆమె ఒక సంచలన నాయకురాలిగా మారి పోయారు. బిఆర్ఎస్‌లో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేల భూదందాలు, అక్రమాలపై విరుచుకు పడుతున్న తీరుతో ఆమె ప్రజల్లో మళ్లీ కొంత సానుభూతిని పొందే ప్రయత్నాల్లో సాగుతున్నారు. అయితే లిక్కర్ స్కామ్‌తో కవిత పొలిటికల్ కెరీర్‌కు కాస్త ఇబ్బంది ఏర్పడింది. అప్పటికే కేసీఆర్ పదేండ్ల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఇలా ఎవరికి వారు స్వార్థ రాజకీయాలకు తెలంగాణను బలి తీసుకున్నారు. అందుకేనేమో ఇప్పుడు కవిత వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి. మొదటి నుంచి కూడా పార్టీలో తనకు ప్రాధాన్యమిచ్చేవారు కాదని కవిత చెపుతోంది. ఎంపీగా ఉన్నపుడు తనను నిజామాబాద్‌కు మాత్రమే పరిమితం చేశారని చెపుతోంది. నేటి కాలంలో వారసత్వాలు లేని రాజకీయాలు నడవడం లేదు. కెసిఆర్ కూడా అందుకు అతీతుడు కాదని నిరూపించుకున్నారు. బీజేపీ, కమ్యూనిస్టులు మాత్రమే ఇందుకు భిన్నంగా ఉంటారు. కిందిస్థాయిలో ఆ పార్టీ నేతల వారసలు కూడా ఇప్పుడిప్పుడు మెల్లగా బయటకు వస్తున్నారు. భారతదేశంలో ఏ పార్టీ వారసత్వ రాజకీయాలకు అతీతం కాదు. కాకపోతే, ఒకే కుటుంబంలో కొడుకు, కూతురు, మేనల్లుడిని ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకుని వచ్చారు. తన బందు గణాన్ని కూడా తెచ్చి పెట్టుకున్నారు. తన కులం వారికి అగ్ర తాంబూలంఇచ్చారు. ఎక్కడెక్కడో ఉన్న వారిని ముందువరసలో పెట్టారు. ఇలా మొత్తం ఒకే కులం వారు గత పదేళ్లపాటు డామినేషన్ చేశారు. ఇప్పుడు అదే దెబ్బకొట్టింది. అదే అధికారాన్ని దూరం చేసింది. చివరకు కెసిఆర్‌కు వారసుల నుంచే సమస్యలు ఎదురవుతున్నాయి. కేసీఆర్ అడ్డదిడ్డంగా సంపాదించినర సంపదలో వాటా వివాదం కారణంగానే కవితను బయటకు పంపారని అంటున్నారు. సిఎం రేవంత్ రెడ్డి అయితే పదేపదే ఇదే చెబుతున్నారు. గత ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి తమ పార్టీవారే తనను కావాలని ఓడించారని ఇప్పుడు కవిత చెపుతోంది. మంచి వక్తగా పేరున్న కవిత బాగా సంపాదించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. తనకేమీ తెలియదని ఇప్పుడు చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆమెను దగ్గరగా చూసిన వారు మాత్రం నిజమేమిటో తెలుసుకోగలరు. లిక్కర్ కేసు ద్వారా ప్రతిష్ట దెబ్బతిన్నదన్నది నిజం. తిరిగి పరువు కాపాడుకోవాలనే ఆరాటం కవితలో బాగా కనిపిస్తోంది. అందుకే జాగృతి జనంబాట పట్టారు. రాజకీయాల్లో అపవాదుకు గురైనపుడు, కుటుంబం దూరం పెడుతున్నపుడు, తనకు మిగిలింది రాజకీయ మార్గమే అని కవిత భావించి ఉంటుంది. ఆమె చేపట్టిన తిరుగుబాటు రాజకీయం తండ్రి పార్టీని దెబ్తీస్తుందని తెలిసినా , తన రాజకీయ ఎజెండా కోసం ఆమె దేనినీ లెక్క చేయడం లేదని కనిపిస్తోంది. కాళేశ్వరంలో జరిగిన అవినీతికి హరీశ్‌రావే కారణంగా ఆమె చేసిన విమర్శలు సంచలనంగా మారాయి. ఎవ్వరినీ వదలకుండా అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. తాను మాత్రం కడిగిన ముత్యం అని చెప్పుకునే ప్రయత్నం కూడా చేస్తున్నారు. దగుల్బాజీ రాజకీయాలను దునుమాడాలి.

# తెలుగు నేల పునీతం 'చోళరాజుల పెన్నహోబిలం నరసింహుడు'












### మరుగున పడిన చరిత్రకు జీవం పోసిన 'చోళరాజులు

చోళరాజులు తెలుగు నేలను పునీతం చేసిన అపార రాజ్య పరిపాలకులుగా మంచి కీర్తి ప్రతిష్టలు సంపాదించారు. రాజ్యంలో ప్రజలు సుభిక్షముగా, సుఖ శాంతులతో ఫరిడవిల్లాలని భక్తి సంప్రదాయాన్ని కల్పించారు. అట్లా వెలిసిన ఆధ్యాత్మిక నిలయంగా వెలసిన దేవాలయంలో

ఆహ్లాదం, ఆధ్యాత్మికం అదే పెన్నహోబిలం నృసింహుడి పాద స్పర్శతో పులకించిన పవిత్ర స్థలం. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పతరువుగా పెన్నోబులేసుడికి ఆకు పూజలంటే స్వామి వారికి బహు ప్రీతి. ఆకుపూజ చేయిస్తే 41 రోజుల్లో కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం ఘనంగా ప్రారంభమైన శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 10 న మహా రథోత్సవం జరుగుతుంది.

### ఉరవకొండ ప్రాముఖ్యత

"ఇందుగలడందులేడని సందేహము వలదు" అంటూ సర్వాంతర్యామి అయిన ఆ భగవంతుని గురించి పూర్వం చిన్ని బాలుడు ప్రహ్లాదుడు మనస్ఫూర్తిగా నమ్మి ఆ భగవంతుని అనుగ్రహం పొందటమేగాక, నమ్మినవారిని కాపాడటానికి భగవంతుడు ఏ రూపంలోనైనా, ఏ స్థలంలోనైనా ప్రత్యక్షమవుతాడని నిరూపించాడు. అది పురాణకాలం. నేటికీ భగవంతుడు శంఖ చక్రాలతో, నాలుగు చేతులతో ఎదురుగా ప్రత్యక్షం కాకపోయినా నమ్మినవారికి తన ఉనికిని తెలియబరుస్తూనే ఉన్నాడు. అందుకే భక్తులు భగవంతుని పూర్తి రూపంతోనే కాదు, ఆయనదిగా చెప్పబడే దేనికైనా భక్తి శ్రద్ధలతో నమస్కరిస్తారు, పూజిస్తారు. అలాంటి ఒక నరసింహ క్షేత్రంమే పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పుణ్యక్షేత్రం. ఇక్కడ స్వామి కుడి పాద ముద్ర పైన ఆలయం నిర్మింపబడింది.

### క్షేత్రం మహాత్మ్యం

బ్రహ్మాండ పురాణంలో, పద్మ పురాణంలో ప్రస్తావించబడిన ఈ క్షేత్రనికీ, శ్రీ నరసింహస్వామి నవనారసింహ రూపాలతో వెలుగొందే అహోబిల క్షేత్రనికీ అవినాభావ సంబంధం ఉన్నదని చెప్తారు. అక్కడ నరసింహస్వామిది ఉగ్ర రూపం, ఇక్కడ శాంతి నారసింహుడుగా కొలువయ్యాడు. ఈ ఆలయం గోపురం ప్రక్కనే చిన్న గుట్టపై నెలకొల్పిన పెద్ద నరసింహస్వామి విగ్రహం దూరం నుంచే కనిపిస్తాయి.

### పురాణాల చరిత్ర

త్రేతా యుగంలో ఈ ప్రాంతమంతా దట్టమైన అరణ్యం. ఋష్యశృంగ మహర్షి, శాంతల పుత్రుడు యాదపి చిన్నతనం నుంచి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి భక్తుడు. ఆయన ఈ కొండపై ఘోర తపస్సు చేశారట. ఆయన తపస్సుకి మెచ్చి స్వామి సాక్షాత్కరిస్తే ఆయన స్వామిని అక్కడ జ్వాల, అహోబిల నరసింహస్వామిగా కొలువు ఉండమని ప్రార్థించాడట. స్వామి ఆయన కోరిక తీర్చాడుట. ద్వాపర యుగంలో ఉద్దాలక మహర్షి ఆశ్రమమిక్కడ ఉండేదిట. ఆ ఆశ్రమానికి సమీపంలో ఒక పెద్ద బిలం ఉండేది. ఆయన శిష్యులకు విద్యని బోధిస్తూ సమీపంలో ఉన్న బిలంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని ధ్యానిస్తూ చాలాకాలం గడిపేవాడు. ఆయన ధ్యాన నిష్టకు ప్రసన్నుడైన స్వామి ఒక రోజు ఆయన స్వప్నంలో సాక్షాత్కరించి అభీష్టమేమిటని అడిగాడుట. మహర్షి స్వామిని అక్కడ కొలువై ఉండమన్నాడుట. అందుకు స్వామి తన కుడి పాద ముద్రను ఆ బిల ముఖ ద్వారమున ప్రతిష్టిస్తానని చెప్పి అదృశ్య మయ్యాడట. మర్నాడు నిద్రలేచిన ఉద్దాలక మహర్షి ఆ బిల ద్వారం వద్దకు వెళ్ళి పరీక్షించగా బిల ముఖద్వారంలో స్వామి కుడి పాద ముద్ర స్పష్టంగా దర్శనమిచ్చిందట. అప్పటి నుంచీ ఆయన ఆ పాదానికి పూజలు చేస్తూ దానికి చిన్న ఆలయాన్ని నిర్మించారు. ఈ పాద ముద్ర స్వామి స్వయంగా వేసినది గనుక ఈ క్షేత్రం పవిత్ర క్షేత్రంగా అనతి కాలంలోనే ప్రసిద్ధికెక్కింది. స్వామి పాదాన్ని పూజిస్తూ భక్తులు స్వామినే పూజించినట్లు భావించేవారు. స్వామి పాదానికి అభిషేకం చేసిన జలం కింద ఉన్న బిలంద్వారా వెళ్ళి దగ్గరలోనే ఉన్న పెన్నానదిలో కలుస్తుందని, ఆ నదిలో స్నానం చేసినవారి పాపాలన్నీ హరించిపోతాయనీ భక్తులు విశ్వసించేవారు. కాలగమనంలో కొంతకాలం ఈ క్షేత్రం మరుగున పడిపోయింది. కానీ స్వామి స్వయంభువుడిగా వెలిసి, ఎంతో మంది ఋషులచేత పూజించబడ్డ పుణ్య క్షేత్రాలు శాశ్వతంగా కనుమరుగు కావు. తిరిగి ఏదోవిధంగా వెలుగులోకి వస్తాయి. తర్వాత కాలంలో క్రీ.శ. 7,8 శతాబ్దాలలో ఈ క్షేత్రం తిరిగి వెలుగు చూసింది. అక్కడికి సమీపంలో ఉన్న గొల్లపల్లె అనే గ్రామం పేరుకు తగ్గట్లే పాడి పశువుల నిలయం. ఆ గ్రామంలో ఒక తెల్ల ఆవు కొండపైగల బిల ముఖద్వారము దగ్గర క్షీరమునిచ్చి వచ్చేది. దాని యజమాని ఆవు పాలివ్వకపోవటంతో ఏమయిందా అని దిగులుపడసాగాడు. ఒక రాత్రి అతని స్వప్నంలో స్వామి సాక్షాత్కరించి ఆ పాలు తానే తాగుతున్నానని, ఆ కొండపై ఒక పుట్ట, దానిపక్కనే బిలము ఉన్నాయని, ఆ బిలము తవ్వితే తను కనబడతానని చెప్పాడు. ఆ ఆసామీ అమితాశ్చర్యంతో స్వామి చెప్పిన ప్రకారం చెయ్యగా అక్కడ జీర్ణస్థితికి చేరిన ఆలయగోపురం, బిలము, బిల ముఖ ద్వారమున స్వామి పాద ముద్ర, కొండకింద భాగంలో నైరుతి దిశలో శ్రీ లక్ష్మీదేవి విగ్రహం కనిపించాయట. ఆ ఆలయాలను పునరుద్ధరించి, నిత్యపూజలు చేశారు. తర్వాత కాలంలో ఆ గొల్లపల్లె జాడ కూడా లేకుండా కాలగర్భంలో కలిసిపోయింది. తర్వాత 9వ శతాబ్దంలో రాజేంద్ర చోళుడనే చోళరాజు ఆ తోవలో వెళ్తూ కాకతాళీయంగా ఈ దేవాలయాన్ని చూశారు. గోపురం ప్రాకారాలతో ఉన్న ఈ ఆలయం పాద ముద్రికపై ఆలయం ఉండటం చూసి ఆశ్చర్యపోయాడట. అప్పటికే ఈ క్షేత్రం పునరుద్ధరంపబడింది గానీ, దానికి కారకులెవరో తెలియదు. రాజేంద్రచోళుడు అప్పటికే తంజావూరులోని బృహదీశ్వరాలయాన్ని నిర్మించాడు. ఆయన పెన్నహోబిలంలో కొండకింద ఉన్న లక్ష్మీదేవి ఆలయ గోపురాన్ని బాగుచేయించి శ్రీ నరసింహస్వామి, లక్ష్మీదేవి, భూదేవిల పంచలోహ ఉత్సవ విగ్రహాలను ఆలయానికి సమర్పించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. 15వ శతాబ్దంలో ఈ పుణ్యక్షేత్రము చాలా వైభవంతో విలసిల్లినది. క్రీ.శ. 1565 విజయనగర రాజు, తుళువ సదాశివరాయలు తన దిగ్విజయ యాత్ర ముగించుకుని పెనుగొండ నుంచి రాజధాని విజయనగరానికి వెళ్తూ ఈ క్షేత్రాన్ని దర్శించాడు. కొంత జీర్ణావస్థకి చేరిన ఈ క్షేత్రాన్ని పునరుద్ధరించమని తన సామంత రాజులని ఆజ్ఞాపించాడు. అప్పుడు ఉరగాద్రి (ప్రస్తుతం ఉరవకొండ)ని పాలించే రాజ ప్రతినిధి అప్పలరాజు అయ్యంగార్, ఉదిరిపికొండ రాజప్రతినిధి ఉదిరప్ప నాయుడు ఆలయ ప్రాకారాలని, రాజగోపురాలను, గర్భగుడి గోపురాన్ని ద్రావిడ వాస్తుకళా పద్ధతుల్లో తమ ప్రభువు సదాశివరాయల పేర పునరుద్ధరింప చేశారు. అప్పుడే అప్పలరాజు అయ్యగారి భార్య అమ్మవారి ఆలయాన్ని పూర్తిగా పునరుద్ధరింప చేసినట్లు దేవాలయంలో ఉన్న శిలా శాసనం ద్వారా తెలుస్తున్నది. రాజ ప్రతినిధులిద్దరూ నాలుగువైపుల గోపురాలకి మెట్లు ఏర్పాటు చేశారు. వీటిలో దక్షిణ దిశలోని గోపురం కొంచెం చిన్నదిగా ఉంటుంది. ఈ గోపురం చిన్నదిగా ఉండటానికి కారణం తెలియదు. దీనిని పాలగోపురం అంటారు. ఒక గొల్ల వనిత పాలు అమ్మగా వచ్చిన డబ్బుతో ఈ గోపురాన్ని నిర్మింప చేసినదని ప్రజలు చెప్పుకుంటారు. ఉదిరప్పనాయుడు ఆలయ పునరుద్ధరణతో బాటు దాదాపు 50 అడుగుల ఎత్తున్న ఏకశిలా దీపస్తంభమును, సదాశివరాయల దిగ్విజయ యాత్రకు గుర్తుగా మరొక ఏకశిలా స్తంభమును స్వామి గర్భగుడికి ఎదురుగా ప్రతిష్టింప చేశాడు. ఇప్పటికీ వీటిని చూడవచ్చు. ఈ దీప స్తంభములో ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో అఖండ జ్యోతిని వెలిగిస్తారు. ఈ క్షేత్రంలో స్వామి ధూప, దీప, నైవేద్యాలకు, పాలనా ఖర్చుకు, రెండువేల ఎకరాలున్న పెన్నహోబిల గ్రామాన్ని సదాశివరాయలు దానం చేసినట్లు ఆలయంలో ఉన్న శిలా శాసనం ద్వారా తెలుస్తున్నది. క్రీ.శ.1979లో శ్రీలక్ష్మీనరసింహస్వామి పాదముద్రకు పైభాగమున శ్రీ లక్ష్మీనరసింహస్వామి శిలా విగ్రహాన్ని ప్రతిష్టించారు. అప్పటినుంచి, ఈ క్షేత్ర మహిమలు ద్విగుణీకృతమయ్యాయని భక్తులు భావిస్తున్నారు.

### స్వామి వారి విశేషాలు

స్వామి కొండ కింద ఉన్న శ్రీ లక్ష్మీదేవి ఆలయంలో అమ్మవారి ముందు ఒక పుట్టు శిల ఉన్నది. దీనిని భక్తులు భూదేవిగా ఆరాధిస్తూంటారు. ఉగ్ర నరసింహస్వామి శాంతించి, చెంచు లక్ష్మితో వన విహారం చేస్తుండగా భూదేవి ఖిన్నురాలై, భూగర్భాన కృంగి పోసాగిందిట. అప్పుడు స్వామి ఆమె శిగబట్టి బయటకి లాగాడట. పుట్టుశిలకు ఒకవైపు కొప్పున్నట్లు ఎత్తుగా కనబడుతుంది. ఇక్కడే ఎత్తయిన పీఠంపై లక్ష్మీదేవిని ప్రతిష్టించారు. స్వామి పాదముద్రకింద బిలం ఉన్నది. ఈ బిల మార్గము క్షేత్రానికి పడమటదిక్కులో ప్రవహిస్తున్న పెన్నానదిదాకా ఉన్నదని భావిస్తారు. స్వామి పాదానికి అభిషేకము చేసిన జలము ఆ బిలంద్వారా వెళ్ళి పెన్నానదిలో కలుస్తుందనీ, అందుకే ఈ నదీ స్నానం సకల పాపహరమని నమ్మకం. ఈ జలం క్షేత్రానికి దిగువభాగంలో నైరుతి దిశలో ఉన్న జువ్విచెట్టు ఊడలలో ఊట జలరూపంగా ఎంతో కాలం నుంచీ ప్రవహిస్తూ బసవన్న కోనేరులో పడుతోంది. ఈ క్షేత్రానికి వచ్చే భక్తులు ఈ కోనేటిలో స్నానంచేస్తే అన్ని రకాల రుగ్మతలూ పోతాయని నమ్ముతారు. ఈ క్షేత్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలనే ప్రయత్నంలో అప్పటి జిల్లా కలెక్టరు సోమేష్ కుమార్ నృసింహావతారం ఆవిర్భావాన్ని తూర్పు ద్వారం పక్కన రహదారికి ఎదురుగా నిర్మింప చేశారు. ఈ విగ్రహాలు దూరంనుంచే దర్శించవచ్చు. 2007లో జరిగిన ఒక సంఘటన స్వామి అనంతలీలలు తెలియజెయ్యటమే గాక భగవంతుడు కుల మతాలకు అతీతుడని తెలియజేస్తుంది. ఒక ముస్లిం వ్యక్తి కుమారుడికి హటాత్తుగా రెండుకాళ్ళు చచ్చుపడి ఎన్ని వైద్యాలు చేయించినా ఫలితంలేకపోయింది. మిత్రుల సలహామీద ఆయన కొడుకుని ఎత్తుకుని, పెన్నహోబిల స్వామిని దర్శించి బసవన్న కోనేటి జలాన్ని నాలుగు వారాలు పిల్లవాడికి తాగించాడుట. అయిదవవారం అందరినీ ఆశ్చర్యపరుస్తూ ఆ పిల్లవాడు తనంతతాను మెట్లెక్కి స్వామి దర్శనం చేసుకున్నాడని చెబుతుంటారు.

### స్వామివారికి ఆకు పూజ అంటే ప్రీతి

ఇక్కడ కొలువైన శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారికి ఆకు పూజలంటే బహుప్రీతి అంటారు. స్వామివారికి ఆకుపూజలు కట్టించి మొక్కులు నివేదిస్తే 41 రోజుల్లో కోర్కెలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అదేవిధంగా ఉద్భవ లక్ష్మీఅమ్మవారిని ప్రసన్నం చేసుకొనే విధంగా అవివాహితులు, సంతానహీనులు పట్టువస్త్రాలను సమర్పించి కుంకుమార్చనలు చేస్తే తమ కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం.

### భగిరి గుండ్ల ప్రాముఖ్యత

స్థానిక దేవస్థానం నుంచి రెండు కి.మీ దూరంలోఉన్న భగిరిగుండ్ల అటవీప్రాంతంలో ఉగ్ర నరసింహస్వామి వెలసి ఉన్నారు. ఉగ్రనరసింహస్వామి పరమ భాగవతోత్తముడైన ప్రహ్లాదుని ప్రార్థనలకు శాంతించి చెంచులక్ష్మిని తన వెంటబెట్టుకొని వన విహారంగా వ్యాహాళికి ఈ అరణ్య ప్రాంతానికి వచ్చి వరాహ రూపంలో ఉన్న ఒక రాక్షసున్ని తరిమితరిమి భగిరిగుండ్లపై సంహరించినట్టు తెలుస్తోంది. అందుకు సంబంధించిన ఆనవాళ్లు ఇక్కడ ఇప్పటికీ కనబడతాయి. స్వామివారికి బ్రహ్మ రథోత్సవం తర్వాత రెండవ రోజున భక్తులు వచ్చి పూజలు చేస్తారు. క్షేత్రంలో చూడదగిన ప్రదేశాలు

లక్ష్మమ్మ కోనేరు, అక్కడ ఉన్నరెండు జలపాతాలు, చెట్లతొర్రల నుంచి వచ్చేనీరు, అందంగా నిర్మించిన పాలగోపురం భక్తులను సందర్శకులను ఎంతో ఆకర్షిస్తోంది. ఇలా ఒకవైపు పుణ్యక్షేత్రంగా, అటు పర్యాటక క్షేత్రంగా భక్తులను ప్రజలను విశేషంగా ఆకట్టుకొంటోంది పెన్నహోబిలం.

### శ్రీవారి బ్రహ్మోత్సవాలు

పెన్నహోబిలం శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో నేటి నుంచి మే13 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో విజయ్ కుమార్, ఆలయ అర్చకులు ద్వారకానాథ్, బాలాజీ స్వామి తెలిపారు. మంగళవారం (02 వతేది) అమిద్యాల గ్రామం నుండి పెన్నహోబిలంకు మేళా తాళాల మధ్య ఉత్సవ విగ్రహాలను తీసుకురావడం జరుగుతుందన్నారు. 03న ఉదయం ధ్వజారోహణం అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. 10 న బ్రహ్మరథోత్సవం జరుగుతుందని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

### వాహన సేవల వివరాలు

అనంతరం రాత్రికి ప్రాకారోత్సవం. ఉదయం10:00 గంటలకు సింహ వాహనోత్సవం, సాయంత్రం చంద్రప్రభ వాహనోత్సవం, ఉదయం గో వాహనోత్సవం సాయంత్రం శేష వాహనోత్సవం, హంస వాహనోత్సవం, హనుమంత వాహనోత్సవం, గరుడ వాహనోత్సవం, రాత్రికి కల్యాణోత్సవం, ఉదయం సూర్యప్రభ వాహనోత్సవం, సాయంత్రం ఐరవత వాహనోత్సవం.

### బ్రహ్మ రథోత్సవం

మడుగుతేరు, సాయంత్రం మహారథోత్సవం, రాత్రికి దుళోత్సవం. రాత్రి అశ్వవాహనోత్సవం, అనంతరం పార్వేటి ఉత్సవం, ఉదయం వసంతోత్సవం, రాత్రికి శయణోత్సవం, శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి ఉత్సవ విగ్రహాలను తిరిగి అమిద్యాల గ్రామానికి తీసుకెళ్లడంతో బ్రహ్మత్సవాలు ముగిస్తాయి. ఇలా మరుగున పడిన చరిత్రకు సజీవ సాక్ష%శీ%గా చోళరాజులు మనకు తెలుగు నేలపై చెరగని ముద్రలు వేశారనడంలో సందేహమే లేదు.

-డా.ఓర్సు రాయలింగు
9849446027

## క్రిస్మస్ పండుగ ప్రేమ, కరుణ, శాంతి, త్యాగ భావాలను మనకు బోధిస్తుంది

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 125 – గాజుల రామారం డివిజన్ మహదేవ పురం లోని భారత్ ఫంక్షన్ హాల్ నందు ప్రేయర్ పవర్ చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...క్రిస్మస్ పండుగ ప్రేమ, కరుణ, శాంతి, త్యాగ భావాలను మనకు బోధిస్తుందని అన్నారు. యేసుక్రీస్తు దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ జాకబ్, సంఘ సభ్యులు పెంటయ్య, గిరి ప్రసాద్, నర్సింహా, పాక్స్ మాజీ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, మూసా ఖాన్, సుంకరి చందు, నాగేష్, దూలప్ప, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, సాయిబాబా, బోయిని మహేష్, అఖిల్, ప్రసాద్, శివ నాయక్, మోసిన్, జునైద్, ఆసిఫ్, వాహీద్ తదితరులు పాల్గొన్నారు.



## మతసామరస్యానికి ప్రతీకగా దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ సముదాయం లు నిలవాలి

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ 2 బిహెచ్కె సముదాయాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించగా డబుల్ బెడ్ రూమ్ సముదాయం లో దేవాలయం, మసీద్ తో పాటుగా ప్రార్థన మందిరాలు, పార్కులకు స్థలాలను కేటాయించి అభివృద్ధి పరచాలని డబుల్ సముదాయాల వాసులు ఎమ్మెల్యే ని కోరారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... మతాల వారీగా ప్రార్థనా విధానంలో తేడా ఉన్నా దేవుడంతా ఒక్కటేనని ఇదే సర్వమత సారమని అన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా 2 బిహెచ్కె నిలవాలన్నారు. అందరూ ఐక్యతతో ఉండి 2 బిహెచ్కె సముదాయాల్లో సమస్యలు లేకుండా ఆదర్శవంతంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జక్కుల కృష్ణా యాదవ్, మసీదు కమిటి ప్రెసిడెంట్ అబ్దుల్ హాఫీజ్, ప్రధాన కార్యదర్శి షేక్ అక్రమ్, కోశాధికారి అబ్దుల్ ఖాదర్, మెంబర్స్ మహమ్మద్ జిలాని, అబ్దుల్ రహీమ్, షేక్ ఫిరోజ్, అబ్దుల్ సలాం, మహమ్మద్ గౌస్, 2 బిహెచ్కె సముదాయ కమిటీ సభ్యులు, వినోద్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## మియాపూర్ కల్వరి టెంపుల్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- వివిధ ప్రాంతాల నుండి లక్షలాదిగా కదలి వచ్చిన యేసు దాసులు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

క్రీస్తు జన్మదిన సందర్భంగా మియాపూర్ లోని కల్వరి టెంపుల్ లో డిసెంబర్ 25వ తేదీన క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రాంతాలనుండి యేసు క్రీస్తు ఆరాధన కోసం టెంపుల్ వచ్చిన విశ్వాసుల కి నిర్వాహకులు సకల సౌకర్యాలు కల్పించారు. దైవజనులు బ్రదర్ సతీష్ కుమార్ దేవుని వాక్య ప్రసంగాల ముగ్దులు అయి వారి నేతృత్వంలో జరిగే కార్యక్రమాలకు హైదరాబాదు నగర ప్రజలు భారీగా రావడంతో కల్వరి టెంపుల్ లో జనాలు విపరీతంగా పెరిగిన, నిర్వాహకులు ప్రార్థన కార్యక్రమం లకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా విజయవంతంగా నిర్వహించారు. కల్వరి టెంపుల్ లో ఏసుక్రీస్తు ప్రార్థనల కోసం టెంపుల్ వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీసులు గట్టి బందోబస్తు చేశారు.వివిధ జిల్లాల నుండి విశ్వాసులు ప్రార్థనలు చేసి తిరిగి వారి స్వస్థలాలకు సంతోషంగా చేరుకున్నారు. బందోబస్తు కోసం రంగారెడ్డి జిల్లా పోలీసు యంత్రాంగం కల్వరి టెంపుల్ చుట్టుముట్టు కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.





## దేవేందర్ నగర్లో బస్తీ దవాఖాన ఏర్పాటు చేయండి

- మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ కు వినతి పత్రం అందజేత

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని దేవేందర్ నగర్ జేఏసీ ఆధ్వర్యంలో కమిటీ వారు ఈరోజు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద కలిసి దేవేందర్ నగర్లో బస్తీ దావకాన మరియు బస్సు షెల్టర్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయవలసిందిగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది.దేవేందర్ నగర్ లోని ప్రజలందరూ కాయకష్టం చేస్తూ జీవనం సాగిస్తుంటారని, ఇక్కడ నిరుపేద కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని, ఇక్కడ ప్రజలకు అనారోగ్య పరిస్థితులు ఏర్పడితే సరైన హాస్పిటల్ సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని అందుచేత మాకు బస్తీ దావకానాను మరియు బస్సు షెల్టర్ ను ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. అలాగే శివ సాయి హిల్స్ వారు మా కాలనీలో స్ట్రాం వాటర్ డ్రైన్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని వర్షాకాలంలో వర్షం నీరు బయటికి వెళ్ళటానికి లేక కాలనీ వీధులన్నీ మునిగిపోయి చాలా ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వారు శ్రీశైలం గౌడ్ గారికి తెలపడం జరిగింది.మరియు వంగవీటి మోహన్ రంగ గారి వర్ధంతి సందర్భంగా ఆహ్వాన పత్రం ఇవ్వడం



జరిగింది.ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ దేవేందర్ నగర్ లో బస్తీ దావకాన మరియు బస్ షెల్టర్ కు సంబంధించి మంత్రి శ్రీధర్ బాబు గారి దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మల్లేష్, పూలమ్మ, డాన్ శీను, సాయిబాబా, సంధ్యారెడ్డి, ప్రసాద్ రెడ్డి, లక్ష్మి, గణపతి, భాస్కర్, శ్రీనివాస్, నాగేష్, జహంగీర్ మరియు జేఏసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిజాంపేటలో ఘనంగా సుపరిపాలన దినోత్సవం వేడుకలు





నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

భారతీయ జనతా పార్టీ సహ వ్యవస్థాపకులు భారతరత్న మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి 100 వ జన్మదిన సందర్భంగా నిజాంపేట హనుమాన్ టెంపుల్ వద్ద నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలోలి జాతీయ సుపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ మధ్యప్రదేశ్లోని ఒక సాధారణ బ్రాహ్మణ కుటుంబంలో డిసెంబర్ 25, 1924లో జన్మించాడని అతను చదువుకుంటున్న రోజుల్లోనే ఆర్ఎస్ఎస్ లో చేరి ఆర్ఎస్ఎస్ లో నేర్చుకున్న క్రమశిక్షణ, హిందూ సనాతన ధర్మాన్ని పాటిస్తూ భారతదేశానికి మూడు సార్లు ప్రధానమంత్రిగా చేశారని మొదటి సారి 13 రోజులు రెండో సారి 13 నెలలు మూడోసారి పూర్తి కాలం చేసిన మొట్ట మొదటి కాంగ్రెస్ ఇతర ప్రధాన మంత్రిగా చరిత్రలో నిలిచారని తన సుస్థిరమైన ఐదు సంవత్సరాల పదవి కాలంలో రాజస్థాన్లోని ఫోక్రాల్లో అణు పరీక్షలు జరిపి ప్రపంచంలోని వివిధ మిగతా అగ్రదే శాలకు భారత్ ఏ మాత్రం తీసిపోదని సత్తా చాటాడని అదేవిధంగా కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ కి గుణపాఠం నేర్పడమే కాకుండా అతని పదవి కాలంలో ప్రజా సంక్షేమానికి అవసరమైన తగిన చర్యలు తీసుకోవడం జరిగింది మారుమూల గ్రామాలకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యువజన ద్వారా రోడ్లు వచ్చాయంటే ఆ ఘనత అటల్ బిహారి వాజ్పేయి ధని ప్రతిపక్ష నాయకులు చేత కూడా శభాష్ అనిపించుకున్న గొప్ప రాజనీతజ్ఞుడని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో నిజాంపేట ప్రధాన కార్యదర్శి సచిన్, శ్రీనివాస్ గుప్తా, ఎస్సీ అధికార ప్రతినిధి దాసి నాగరాజు, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు , మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు,జిల్లా కౌన్సిల్ మెంబర్ రచ్చ చక్రధర్, సుబ్బారావు, ఓబిసి సెక్రెటరీ రవి యాదవ్, బిల్డర్ సెల్ అధ్యక్షులు పద్మ ప్రసాద్, ,ఉపాధ్యక్షులు దేవేందర్ రెడ్డి,కార్యదర్శి సతీష్ కృష్ణ, కౌశిక్ నాయుడు, పాండు, ఓబీసీ అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు మల్లేష్,ఐటీ సెల్ కన్వీనర్ కిషన్, ఎక్స్ సర్వీస్ సెల్ ఈశ్వర్ రావు, విష్ణు,బీజేవైఎం నాయకులు నరసింహారెడ్డి తదితర నాయకులతోపాటుగా అటల్ బిహారీ వాజపేయి అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్‌పేయ్ శత జయంతి ఉత్సవ కార్యక్రమం

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

భారత రత్న, మాజీ ప్రధాని, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ అటల్ బిహారి వాజ్‌పేయ్ శత జయంతి సందర్భంగా 132 డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ చత్రపతి శివాజీ సర్కిల్ వద్ద వాజ్‌పేయ్ శత జయంతి ఉత్సవ కార్యక్రమం ఘనంగా, భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తల పాల్గొనడంతో నిర్వహించబడింది.ఈ సందర్భంగా వాజ్‌పేయ్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి, వారి దేశభక్తి, ప్రజాస్వామ్య విలువలు, సుసంపన్నమైన భారతదేశ నిర్మాణంలో చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. వాజ్‌పేయ్ గారు కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాకుండా, కవి, వక్త, దార్శనికుడు అని, దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ స్ఫూర్తి దాయకమని పలువురు నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలోడివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,జిల్లా పదాధి కారులు నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరాం, వేముల రమేష్, నటరాజ్ గౌడ్, శ్యామ్ కిరణ్ రెడ్డి,అలాగే బీజేపీ సీనియర్ నాయకులు కీర్తి శ్రీనివాస్, మనీష్, దమ్మని యశ్వంత్, శివ, సతీష్ చక్రవర్తి, ప్రసాద్ శర్మ, సత్యనారాయణ తదితరులు పాల్గొ న్నారు.వక్తలు మాట్లాడుతూ, అటల్ బిహారి వాజ్‌పేయ్ గారి ఆశయాలను ప్రతి కార్య కర్త




మనస్ఫూర్తిగా ఆచరించాలని, దేశ సేవే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ శత జయంతి ఉత్సవాలు యువతలో దేశభక్తి, జాతీయ భావజాలాన్ని మరింత బలపరిచేలా ఉంటాయని పేర్కొన్నారు.కార్యక్రమం విజయవంతంగా ముగియగా, చివరగా వాజ్‌పేయ్ గారి ఆశయాలను కొనసాగించేందుకు అందరూ కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు చర్చిలలో చీరల పంపిణీ





శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మియాపూర్ డివిజన్ ప్రగతి ఎన్ క్లేవ్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ,సాయి బాలాజీ ఇన్ ఫ్రా అధినేత అట్టేపల్లి రాంప్రభు స్వప్న ల 26 వ వివాహ వార్సికోత్సవ వేడుక సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ మెమరె చర్చ్, టేకు నరసింహ నగర్ చర్చ్, ఎం.ఎ నగర్ లోనీ కల్వరి షారోన్ చర్చిలలో మహిళలకు చీరలను, నూతన సంవత్సర క్యాలెండర్ లను పంపిణీ చేశారు. అట్టేపల్లి రాంప్రభు తన కుటుంబ సభ్యులతో కలిసి పలు చర్చిలలో క్రిస్మస్ పర్వ దినం, క్రీస్తు జన్మదిన సందర్భంగా ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. పాస్టర్ లు ఫిలిప్స్, జాన్ రాజ్, సుకుమార్ మొదలగువారు అట్టేపల్లి రాంప్రభు స్వప్న దంపతులకు యేసు క్రీస్తు ప్రభువు వాక్యం ద్వారా ఆశీస్సులను అందించారు. ఈ సందర్భంగా అట్టేపల్లి రాంప్రభు మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా మా తండ్రి స్వర్గీయ అట్టేపల్లి లక్ష్మీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ పేరుతో మాఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా నోట్ బుక్ లు, నూతన సంవత్సర క్యాలండర్ లు పంపిణీ చేస్తున్నామని, ఆర్థిక ఇబ్బందులు ఉన్న విద్యార్థులకిద్దరికి ఫీజులు కట్టి, ట్రాన్స్ పోర్ట్ ఛార్జీలు కూడా చెల్లించి విద్యార్థులకి బాసట గా నిలుస్తూ మా సంస్థ సహాయం అందిస్తుందన్నారు. అప్పుడు మా పెళ్ళి చేసుకున్నప్పుడు క్రిస్మస్ పండుగ అని తెలియదని, ఇపుడు యాదృచ్ఛికంగా పండగ కలిసి రావడం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సంవత్సరం మా 26 వ వివాహ వార్సికోత్సవ సందర్భంగా చర్చిలలో మహిళలకి చీరలు, నూతన సంవత్సర క్యాలెండర్ లను పంపిణీ చేసి, సాటి వారికి సహాయం చేయాలనీ యేసు క్రీస్తు వారి వాక్యం స్ఫూర్తి తో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు సాయిబాలాజీ ఇన్ఫ్రా, అట్టే పల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అట్టేపల్లి పురుషోత్తం, శోభారాణి, రాజశేఖర్, వినోద్, శ్రీకాంత్, పొన్నం సతీశ్, విశ్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# బచ్‌పన్ ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ దేవరకొండలో ఘనంగా సైన్స్ ఫెయిర్ నిర్వహణ






**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని బచ్‌పన్ & ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ గురువారం దేవరకొండలోఅత్యంత ఘనంగా జిల్లా స్థాయిలో నిర్వహించే విధంగా తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, సోషల్, సోషలాజి, స్థలం , ఆస్ట్రాలజీ, గాలక్సీ, ఇండియన్ కాన్స్టిట్యూషన్, సరదా ప్రాంతం, మైండ్ గేమ్స్, లాజిక్ గేమ్స్ విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అన్ని అంశాలపై కొన్ని వందల సంఖ్యలో ప్రత్యక్ష ప్రాజెక్టులు, మోడల్స్ తయారు చేయించి ప్రదర్శనకు ఏర్పాటు చేయడం జరిగినదని పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ గుద్దేటి జంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కె .అనిత సీనియర్ సివిల్ జడ్జ్ రమణా రెడ్డి ఆర్‌డిఓ డివికె కోడి శ్రీనివాసులు అధ్యక్షుడు ట్రాస్మా నల్గొండ విచ్చేయడం జరిగినది. వీరు సైన్స్ ఫెయిర్ ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం రెండు గంటల పాటు అన్ని రూములను సందర్శించి ఎంతో అద్భుతంగా తయారుచేసిన ప్రత్యక్ష ప్రాజెక్టులు, మోడల్స్ ని చూసి విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించడం జరిగినది. సివిల్ జడ్జ్ అనిత మాట్లాడుతూ దేవరకొండ పట్టణంలో సామాన్య విద్యార్థులు గొప్పవారుగా తయారు కావడానికి వారి వారిలో నైపుణ్యము,సృజనాత్మక శక్తులను పెంచడానికి ఈ ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడుతున్నదని. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా అవసరమని తెలిపారు ఆర్డీవో రమణా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో తాము ఏ రంగాన్ని ఎంచుకోవాలో ఒక నిర్ణయానికి రావడానికి ఇటువంటి అద్భుతమైన సైన్స్ ఫెయిర్స్ ఎంతో అవసరమని విద్యార్థులు భవిష్యత్తులో వారు గొప్పవారు కావడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని ఇటువంటివి ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని. ఇటువంటి ప్రదర్శనలు అంటే తనకు ఎంతో ఇష్టమని తెలిపారు. జిల్లా ట్రాస్మా అధ్యక్షులు కోడి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసిన విధంగా కొన్ని వందల ప్రాజెక్టులతో సైన్స్ ఫెయిర్ ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని ఇటువంటి పాఠశాలల్లో చదివిన విద్యార్థులు గొప్ప స్థాయికి చేరుకుంటారని తెలిపారు. పాఠశాల చైర్మన్ ఇల్లేందుల శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ మా పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థులు చదువుల కోసం అన్ని రకాల ఇన్ఫ్రాస్ట్రక్చర్, క్వాలిఫైడ్ స్టాఫ్, కార్పోరేట్ స్థాయికి అనుగుణంగా ఉండే అన్ని వసతులు ఏర్పాటుచేసి విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని అందులో భాగంగానే ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రిన్సిపాల్ బండారు నిచ్చల మాట్లాడుతూ ఈ సైన్స్ ఫెయిర్ ప్రదర్శన ఏర్పాటు చేయడం కోసం అన్ని రకాల అంశాలను సేకరించి దాదాపు నెల రోజులుగా విద్యార్థులు ఉపాధ్యాయులు నిరంతరాయంగా ఇటువంటి అద్భుతమైన సైన్స్ ఫెయిల్ ఏర్పాటు చేశామని ఇక్కడికి హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సైన్స్ ఫెయిర్ సందర్శించి తమ పిల్లలచే చే ప్రదర్శించబడి వివరించబడిన ప్రదర్శనను తిలకించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు నిరంతరంగా శ్రమించి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగినదని తెలిపారు.

# ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శనీయం

- సూర్యాపేట లో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు..
- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శనీయమని, ప్రపంచ మనవాళికి శాంతిని, ప్రేమను ఏసుక్రీస్తు అందించారని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. గురువారం క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా సూర్యాపేటలోని సిలోయం చర్చి మరియు మన్నా చర్చిలో జరిగిన ప్రార్థనలో ఆయన పాల్గొని ప్రజలకు క్రిస్టమస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సిలోయం చర్చి పాస్టర్ సిల్వి, మన్నా చర్చి పాస్టర్ బిషప్ సాల్మన్ రాజు, ఎలిజిబెత్ రాణి, జిల్లా గ్రంథాలయ మాజి చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, నంద్యాల నరసింహారెడ్డి, రాపర్తి శ్రీనివాస్ గౌడ్, , ఆకుల లవకుశ, తహేర్ పాష , సుంకరి రమేష్, వెన్న శ్రీనివాస రెడ్డి, కొండపల్లి సాగర్ రెడ్డి, మద్దెల వీరస్వామి, పూర్ణ శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.





# న్యూ లైఫ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

న్యూ లైఫ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు డాక్టర్ మామిడి శాంసన్ గ్రేసమ్మ ల ఆధ్వర్యంలో లివింగ్ గాడ్ చర్చి శాంతినగర్, సూర్యాపేట నందు క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సబ్ జైల్ లో ఖైదీలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఏరియా ఆసుపత్రి నందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రంజిత్ తో పాటు పలువురు పాల్గొన్నారు .





# చేనేత కార్మికులంతా సంఘటితం కావాలి - రాపోలు వీరమోహన్

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, డిసెంబర్ 25:**

చేనేత సమస్యలపై పోరాటాలకు చేనేత కార్మికులంతా సంఘటితం కావాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్త పర్యటన చేపట్టిన తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ పిలుపు నిచ్చారు. గురువారం ఆయన చేనేత కార్మికులతో కలిసి చండూరు మున్సిపాలిటీలో పర్యటించి, చేనేత కార్మికుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని, చేనేత సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, ఆ దిశగా స్థానిక ఎమ్మెల్యేలు 29 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో చర్చకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించుకోవడానికి చేనేత కార్మికులందరూ సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. చండూరు చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ రాపోలు వెంకటేశం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి సమావేశంలో చెరుకు మల్లయ్య , చెరుకు విజయ్, జెల్ల రఘు , చండూరు పట్టణ పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు



పులిపాటి ప్రసన్న, ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, ఉభయ దేవాలయాల ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం, ఏలె మహేష్, జూలూరు వెంకటేశం,బొల్ల జనార్ధన్, వర్కాల విజయ్, కర్నాటి శ్రీను,గుర్రం రాము, సంఘం నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లోకరక్షకుడు క్రీస్తు జన్మదినమే క్రిస్మస్

- బేతెస్థ ఖాసీంపేట లో 100 మంది వితంతులకు, వృద్ధులకు, పేద మహిళలకు చీరెలు పంపిణి బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణ కేంద్రం నందు 4వ వార్డు ఖాసీంపేట లో బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్విట్స్ పంచిపెట్టారు. అనంతరం బిషప్ దుర్గం ప్రభాకర్ తల్లి తండ్రులు దుర్గం వెంకటయ్య మైసమ్మ చేతుల మీదుగా 100 మంది వితంతులకు, వృద్ధులకు, పేద మహిళలకు చీరెలు పంపిణిచేశారు. బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ లోకరక్షకుడు క్రీస్తు జన్మదినమే క్రిస్మస్ అనీ,పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చాడని సర్వ మానవులను దేవుడు ఒక్కడే అనీ క్రైస్తవుల విశ్వాసం అనీ అన్నారు. యేసుక్రీస్తు జననానికి గుర్తుగా, ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే అతి పెద్ద పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్చ్ బిషప్ యం. పి. హెచ్. హెచ్. మోజెస్, తీతు సుధాకర్, బాబు, కిరణ్, జానయ్య, వెంకన్న, యేసుపాదం, కళింగ రెడ్డి, సురేష్, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# అర్ధరహితమైన ఆరోపణలు చేయడం సరికాదు

## - మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, డిసెంబర్ 25:**

గట్టుప్పల్ నూతన సర్పంచ్ గా గెలుపొందిన నామని జగన్నాధం ప్రమాణ స్వీకారం రోజున నా మీద వ్యక్తిగత రాజకీయ, అర్ధరహితమైన ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదని చండూరు మాజీ జడ్పీటిసి కర్నాటి వెంకటేశం అన్నారు. గురువారం గట్టుప్పల మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. అధికారిక ప్రమాణ స్వీకారం రోజున సర్పంచ్ గ్రామంలో ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో ప్రజలకు చెప్పకుండా తన మీద రాజకీయ ఆరోపణలు చేయడన్నీ తీవ్రంగా ఖండించారు,సర్పంచ్ ఎన్నికల్లో అధికంగా ఖర్చు అయ్యాయని డిప్రెషన్ లోనయ్యి విమర్శలు చేస్తున్నారని అన్నారు గతంలో సర్పంచ్ గా ఉన్న నామని జగన్నాధం ఫార్మ కంపెనీ కి డబ్బులు తీసుకుని అనుమతులు ఇచ్చిన చరిత్ర వారిదని మండిపడ్డారు,గతంలో పార్టి కి కట్టుబడి ఉండి మా సొంత అన్నని కాదని, నిన్ను గెలిపించిన చరిత్ర తమదని గుర్తు చేసుకోవాలని హితవు పలికారు, ఈ సమావేశంలో పార్టీ నాయకులు పున్న కిషోర్ ,పున్న ఆనంద్, చిలుకురి ఆంజయ్య,తీరందాసు ఆనంద్,నారని జగన్, బొల్లెపల్లి వెంకటేశం,కర్నాటి శ్రీనివాస్,



చేరుపల్లి క్రిష్ణ , దుబ్బాక మల్లేశం,గంజి కృష్ణయ్య పగిల్లా హనుమంతు,చేరుపల్లి నగేష్ ,నేలాంటి వెంకటేశం,కర్నాటి విరేశం,కుకూడాల స్వామి,కమ్మం రాజశేఖర్ నరేష్ కుకూడాల వినోదు,దోర్నాల బాల క్రిష్ణ, చిలువేరు అయోధ్య,ఏలే నాగేశ్వర రావు,పున్న స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ అన్నం మల్లేష్ ని ఘనంగా సన్మానించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి

**మునుగోడు,: నీలగిరి వార్త**

మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపురం మండలం మల్లారెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ గా ఘన విజయం సాధించిన అన్నం మల్లేష్ ని గురువారం కాంగ్రెస్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా నూతన సర్పంచ్ పనిచేయాలని, ప్రజల ఆశలు నెరవేర్చేలా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పార్టీ ఎల్లప్పుడూ గ్రామ పాలనకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు మండల మాజీ అధ్యక్షులు సురిగి నర్సింహా గౌడ్, బిట్టు సత్యనారాయణ, చాపల నరసింహ, అరవింద్ రెడ్డి, సింగు సంజీవరెడ్డి, కట్ట లింగస్వామి, అనంత నర్సింహా గౌడ్, మునుకుంట్ల శ్రీను, బలరాం, నరసింహ, శేఖర్, కుమార్, వేముల నరసింహ, జాజుల ప్రభాకర్, లింగస్వామి తదితరులు పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# ఎదురుకాల్పులు.. ఐదుగురు మావోయిస్టులు మృతి

- ఒడిశా కందమాల్ జిల్లా గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు.

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, డిసెంబర్ 25:**

ఒడిశా ఎన్ కౌంటర్..పాకా హనుమంత్ నేపథ్యమిదే...వీరిలో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు పాకా హనుమంతు అలియాస్ గణేశ్ ఉయికే ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఆయనపై రూ.1.10 కోట్ల రివార్డు కూడా ఉందని తెలిపారు. కాగా హనుమంతు స్వస్థలం తెలంగాణలోని నల్గొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామం.గణేశ్ గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్నారు. వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన మావోయిస్టుల బలం పెంచడం కోసం ఎంతో కృషిచేశారు.నాలుగు దశాబ్దాల అజ్ఞాత జీవితం..పాక చంద్రయ్య, పాపమ్మ దంపతుల ఆరుగురు సంతానంలో హనుమంతు (గణేష్) మొదటివారు. ఆయన 1961లో జన్మించారు. హనుమంతుకు ముగ్గురు చెల్లెళ్లు, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. అందరికంటే పెద్దవాడైన హనుమంతు చండూరులో పదోతరగతి, ఇంటర్, డిగ్రీ నల్గొండలో చేస్తూ రాడికల్ యూనియన్లో పనిచేశారు. 45 ఏళ్ల క్రితం ఏచూరి శ్రీనివాస్ అనే ఏబీవీపీ నాయకుని హత్యలో ఆయన కీలకపాత్ర పోషించినట్లు చెబుతారు. అనంతరం అజ్ఞాతంలోకి వెళ్లిన ఆయన నక్సలైట్ ఉద్యమంలో చేరారు. అప్పటినుంచి ఆయన తిరిగి ఇంటివైపు చూడలేదు. ఆయన తల్లిదండ్రులు చనిపోయినప్పుడు కూడా రాలేదు. మండల కమిటీ నుంచి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి నేతగా ఎదిగి మూడు రాష్ట్రాలకు కేంద్ర కమిటీ సభ్యుడిగా పనిచేశారు. ఇటీవలి కాలంగా ఆరోగ్యం బాగాలేక ఇబ్బంది పడుతున్నారని సమాచారం.పాక హనుమంతు చిన్నప్పటినుంచే కమ్యూనిస్టు భావజాలం కలిగి ఉన్నారని ఆయన సోదరుడు తెలిపారు. హనుమంతు తండ్రి సీపీఎం పార్టీలో పనిచేశారు. దీంతో హనుమంత్ చదువుకునే రోజుల్లోనే ఉద్యమం వైపు వెళ్లారు. గతంలోనే చనిపోయాడని..కాగా, గతంలో ఛత్తీస్గఢ్లోని గరియాబాద్లో జరిగిన భారీ ఎన్కౌంటర్లో పాక హనుమంతు మృతి చెందినట్లు ఛత్తీస్గఢ్ పోలీస్ అధికారులు వెల్లడించడం గమనార్హం. ఆ సమయంలో గ్రామంలో విషాదం నెలకొంది. 45 సంవత్సరాల క్రితం పాక హనుమంతు మావోయిస్టు పార్టీలోకి వెళ్లారు. ఈ 45 ఏళ్ల పాటు అజ్ఞాతంలోనే గడిపారు. అయితే నాడు చనిపోయింది హనుమంతు కాదని కుటుంబ సభ్యులు , పార్టీ నాయకత్వం



ప్రకటించింది. కాగా తాజాగా ఆయన ఒడిస్సాలో మరణి ంచినట్లు పోలీసులు ధృవీకరించారు.

# చైనా మాంజా విక్రయించిన వినియోగించిన జైలు తప్పదు

## - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**




పక్షులతో పాటు, ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజాను ఎవరైనా విక్రయి ంచిన, వినియోగించిన వారి పట్ల కఠినంగా వ్యవహారిస్తూ చట్టపరమైన చర్యలు తీసు కుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. సంక్రాతి పండుగ సమిపిస్తున్న వేళ యువత గాలి పటాలను ఎగురవేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యువత అధిక ంగా చైనా మాంజా ఉపయోగించి గాలి పటాలను ఎగురవేయడం ఆసక్తి కనబరుస్తారు. కాని యువత వినియోగించే చైనా మాంజా ( సింథటిక్ దారం, గాజు పొడి) చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా పక్షుల గొంతు, రెక్కలు తెగిపోవడం, మనుషులకు గాయాలు కావడం జరుగుతుంది.ఎవరైనా చైనా మాంజా విక్రయించిన వినియోగించిన ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది, ఇది చట్టవిరుద్ధమని, ఈ చైనా మాంజా నియంత్రణ కై ప్రత్యేక చేపట్టడం జరుగుతుందని. ఇందులో భాగంగానే టాస్క్ ఫోర్స్ పోలీసులు హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుమార్ పల్లి ప్రాంతం ఆనంద్ అనే వ్యక్తి ఇంటి పై దాడి చేసి సూమారు 2లక్షల 3వేల రూపాయల చైనా మాంజాను స్వాధీనం చేసుకోవడం జరిగిందని. ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పాల్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

# వాజ్పేయి జీవితం నేటి తరానికి ఆదర్శంటూకేరన్ లో వాసుదేవరావు, దుద్దుకూరి, మందడపు






**ఖమ్మం, డిసెంబర్ 25:**

మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పాయ్ జీవితం నేటి తరానికి ఆదర్శం అని బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దుద్దుకూరి వెంకటేశ్వరరావు, మందడపు ప్రభాకర్ రెడ్డిలు అన్నారు. శత జయంతి ఉత్సవాలలో భాగంగా గురువారం స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం నుండి జిల్లా పరిషత్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు టూకేరన్ నిర్వహించారు. వాసుదేవరావు, దుద్దుకూరి పచ్చ జెండా ఊపి టూకేరన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ రెండు కిలోమీటర్ల పరుగులో విద్యార్థులు, పలువురు నగర ప్రముఖులు, ఉత్సవ కమిటీ సభ్యులు, సమరసతా వేదిక సభ్యులు బిజెపితో పాటు ఆ పార్టీ పలు శాఖలకు చెందిన కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాజ్పేయి జీవితం నైతిక విలువలకు నిజాయితీకి కట్టుబడి తన రాజకీయ జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారన్నారు. దేశ ప్రయోజనాలే ధ్యేయంగా, సమాజ అభివృద్దే లక్ష్యంగా వాజ్పాయ్ తన రాజకీయ జీవితాన్ని చివరి వరకు కొనసాగించారన్నారు. అంతటి మహోన్నత వ్యక్తి ఉన్నత ఆశయాలను ప్రజల్లోకి తీసుకుపోయేందుకే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ముఖ్యంగా యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, వాజ్పాయ్ శతజయంతి ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు వడ్లమూడి సురేష్, గుత్తా వెంకటేశ్వరరావు, కోశాధికారి మల్లెంపాటి రమేష్, సమరసతా వేదిక రాష్ట్ర కార్యదర్శి కీసర జైపాల్ రెడ్డి, భారత కిసాన్ సంగు అధ్యక్షులు పగడవరపు శ్రీనివాస్, టేబుల్ టెన్నిస్ కోచ్ మూర్తి, పోతుల చంద్రశేఖర్, తవిడబోయిన కృష్ణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు అనంతు ఉపేందర్ గౌడ్, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర్, వీరు గౌడ్, వెంకటనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత చైనా మాంజా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హన్మకొండ అక్రమంగా చైనా మంజా విక్రయిస్తున్న వ్యక్తిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి రూ.2.03 లక్షల విలువైన మంజాను స్వాధీనం చేసుకుని, నిందితుడిని హన్మకొండ పోలీసులకు అప్పగించారు.



# ఎవరెస్టు శిఖరమంత మహోన్నతం

- తరతరాలకు ఆదర్శం వాజ్పాయ్ జీవితం
- బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి
- జేష్ట కార్యకర్తలకు ఘన సన్మానం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 25:**

మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, దివంగత నేత అటల్ బిహారీ వాజ్పాయ్ ఎవరెస్టు శిఖరమంత మహోన్నత వ్యక్తి అని, ఆయన జీవితం తరతరాలకు ఆదర్శంగా నిలిచిందని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి ఉత్సవాల నిర్వహణలో భాగంగా వాజ్పేయి శత జయంతి ఉత్సవాల ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దుద్దుకూరి వెంకటేశ్వరరావు, మందడపు ప్రభాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో స్థానిక ఐఎంఏ హాల్లో గురువారం బిజెపి జేష్ట కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 107 మంది కార్యకర్తలను గుర్తించి వారిని ఆహ్వానించి కమిటీ మెమొంటోలు అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు దుద్దుకూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో పొంగులేటి మాట్లాడుతూ భారతదేశ చరిత్రను తిరగ రాసిన మహా శక్తి అని కొనియాడారు. తన రాజకీయ జీవితంలో ప్రతిపక్షమైనప్పటికీ, పాలకపక్షమైనప్పటికీ దేశ ప్రయోజనాలే లక్ష్యంగా వాజ్పేయి రాజకీయ జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన రాజనీతిజ్ఞుడని ఆయన అన్నారు. దేశానికి రక్షకుడుగా నిలిచి అనేక సంస్కరణలతో పరిపాలన సాగించారన్నారు. వాజ్పేయిని ఆదర్శంగా తీసుకొని ప్రధాని నరేంద్ర మోడీ తన పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ హయాంలో కుటుంబ పాలనతో ప్రజలు విసిగి పోయారని, కొన్ని రాష్ట్రాలలో అదే వరవడి సాగుతుందన్నారు. సుపరిపాలన ధ్యేయంగా, అచంచల విశ్వాసంతో ముందుకు సాగిపోతున్న ప్రధానమంత్రి మోడీని ప్రపంచ దేశాలు కొనియాడుతున్నాయన్నారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో ఫోర్ ట్వంటీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా వంచనకు పాల్పడుతుందన్నారు. నేడు దేశంలో కమ్యూనిస్టు పార్టీలు కమర్షియల్ పార్టీలుగా మారాయని పొంగులేటి ఆరోపించారు. బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు, ప్రముఖ కవి, రచయిత, నంది అవార్డు గ్రహీత అయ్యగారు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వాజ్పేయి మజాతశత్రువుగా చరిత్రలో నిలిచారన్నారు.ఆయన జీవితం నైతిక విలువలకు నిలువెత్తు ప్రతిరూపమని అన్నారు. ఉత్సవ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి మందడపు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ శత జయంతి ఉత్సవాలను నేటి నుండి ఏడాది పాటు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వాజ్పేయి శతజయంతి ఉత్సవ కమిటీ సభ్యులు కోశాధికారి, ఉపాధ్యక్షులు వడ్లమూడి సురేష్, మల్లెంపాటి రమేష్, గుత్తా వెంకటేశ్వరరావు, సభ్యులు కట్ట వైదేహి, నాయుడు రాఘవరావు, సిద్ధారెడ్డి సుబ్బారెడ్డి, భూక్య బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# పి.ఏ.పల్లి మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**పెద్ద అడిశర్లపల్లి డిసెంబరు:25 నీలగిరి వార్త**

పీఏ పల్లి మండల వ్యాప్తంగా క్రైస్తవులు యేసు ప్రభువు పుట్టినరోజు లో భాగంగా గురువారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. యేసు ప్రభు ప్రేమస్వరూపి, శాంతి, దయామయుడు, కరుణ, ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని,శాంతి సూచించే మహనీయుడని తెలిపారు. తెల్లవారుజాము నుండే పీఏ పల్లి, అక్కంపల్లి, మేడారం, తిరుమలగిరి, ఎల్లాపురం, వద్దిపట్ల, అంగడిపేట వివిధ గ్రామాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానికంగా ఉండే అన్ని చర్చిల పాస్టర్లు, యవ్వనస్తులు, మహిళలు, చిన్నారులు, తదితరులు ఉన్నారు.



# క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షులు

## - మహమ్మద్ అయూబ్, నగర కాంగ్రెస్ సీనియర్ నాయకులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగరంలోని తూర్పు నియోజకవర్గం లో క్రిస్టియన్ సోదరీ సోదరీమణులు జరుపుకుంటున్న క్రిస్మస్ పండుగ సందర్భంగా వరంగల్ డివిజన్ 12,13,18,19 21,23,27,డివిజన్ లోని చర్చిల లో ముఖ్యఅతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసి చర్చిలో ఉన్నటువంటి పాస్టర్లకు కమిటీ సభ్యులకు సంఘ కాపరులు అందరికీ పేరు పేరునా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్, గుండెటీ నరేందెర్, కారేటే ప్రభాకర్, మహిళా అధ్యక్షురాలు స్వప్న, మురళి, అరెల్లి రవి, రాష్ట్ర ఓబీసీ కోఆర్డినేటర్ కోదాటి అనిల్ వశిష్ట, కూచన రవీందర్, జంగం ప్రభాకర్, గోచికొండ రాజు, అక్రమ్ జావేద్, అఫ్జల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ హుస్సేన్, ఇబ్రహీం దేశాయిపేట గిన్నారం రాజు జన్ను ఆదాము తదితరులు పాల్గొన్నారు. లేబర్ కాలిలోని చర్చి పాస్టర్ కు జన్ను రవి వివేకులకు. పోచమ్మ మైదానము ఇసంపల్లి అబ్రహాము జన్ను ఆదాము. లష్మిపురం సీతయ్య పోలేపాక ప్రసాద్ గా దీ నగర్ జూపల్లి అనిల్ మన్న చర్చి ఎలీషా హరీష్ లేబర్ కాలని మనోహర్ అయితే క్రాంతి బస్కే విజిటేబుల్ మార్కెట్. ప్రేమ్ పాస్టర్ ప్రసాద్. ఖిలా వరంగల్ చర్చి ఇమాన్యూల్. మండిబజార్ శ్యామ్ వరంగల్ నగరంలోని క్రిస్టియన్ ప్రతి చర్చి ఫాదర్ కు మహమ్మద్ అయూబ్ తన ప్రసంగం ద్వారా గ్రీటింగ్స్ తెలిపినారు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



# న్యూ లైఫ్ మినిస్ట్రీస్ ఆద్వర్యంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25 నీలగిరి వార్త**

న్యూ లైఫ్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు డాక్టర్ మామిడి శాంసన్ గ్రేసమ్మ ల ఆద్వర్యంలో లివింగ్ గాడ్ చర్చి శాంతినగర్, సూర్యాపేట నందు క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సబ్ జైల్ లో ఖైదీలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఏరియా ఆసుపత్రి నందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బ్రదర్ మామిడి రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .



# 28వ డివిజన్లో ఘనంగా మాజీ ప్రధాని భారత్ రత్న వాజ్పేయి జయంతి వేడుకలు





**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ తూర్పు 28వ డివిజన్ కార్పొరేటర్ గందే కల్పన నవీన్ ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి, భారత రత్న , గౌరవనీయులు కీర్తిశేషులు శ్రీ అటల్ బిహారీ వాజ్పాయ్ 101 జయంతి వేడుకలను అటల్ బిహారీ వాజ్పాయ్ చిత్రపటానికి పూలదండ సమర్పించి నివాళులు అర్పించారు. తదుపరి కేక్ కట్ చేసి, డిజైన్ లోని పేద విద్యార్థికి 3000 రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగినది.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు గందే నవీన్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్పేయి అనేక అడ్డంకులు విపరీత పరిస్థితులు, సవాళ్లు ,ముళ్ళతో నిండిన రాజకీయ ప్రయాణాన్ని ధైర్యంగా ఎదుర్కొంటూ దేశ చరిత్రలో తొలి కాంగ్రెసేతర ప్రధానమంత్రిగా నిలిచిన అసాధారణ నాయకుడు వాజ్పేయి పార్లమెంటులో ఒక్క ఓటుతో ప్రభుత్వం పడిపోతే వెంటనే రాజీనామా చేసిన గొప్ప దార్శినికుడు , అదేవిధముగా 3సార్లు ప్రధానమంత్రిగా చేసిన మొదటి ప్రతిపక్ష నేత ఐక్యరాజ్యసమితిలో తన వాగ్దాటితో పాకిస్తాన్ పై నిప్పులు చెరిగిన గొప్ప దేశభక్తుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గందే శ్రీనాథ్ బీజేపీ నాయకులు వరంగల్ జిల్లా రజక సెల్ కన్వీనర్ కొత్తపెల్లి రాజేష్ డివిజన్ అధ్యక్షులు రామిని కృష్ణ, సుమన్, ఊట్ల అఖిల్,జూలూరి లోకేష్, పవన్, రాము, రమ్య, కళ్యాణి, కిరణ్, సదాశివుడు, విహారి, రామ్, సాయి, అఖిలేష్ డివిజన్ సభ్యులు పాల్గొన్నారు.

# భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి జయంతి వేడుకలు

**- వేములవాడ రూరల్ మండల భాజపా అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తనదైన శైలితో భారతదేశ అభివృద్ధిలో కొత్త బాటలు వేసిన ఆలోచనపరుడు భారత్ పోక్రాన్ అణు పరీక్షలతో అగ్రదేశాల వెన్నులో వణుకు పుట్టించే పరాక్రమ యోధుడు పాకిస్తాన్ వంటి దేశాన్ని కార్గిల్ యుద్ధంలో మట్టి కలిపించిన ఉక్కుమనిషి గ్రామీణ సడక్ యోజన ద్వారా ప్రతి పల్లెకు రహదారి సౌకర్యాన్ని కల్పించిన గొప్ప నాయకుడు భారత ప్రజలకు విద్యా వైద్యం ఉచితంగా అందాలనే బలమైన నిర్ణయం తీసుకున్న మహానుభావుడు భారత రత్న భారతదేశ మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి గారి 101 వ జయంతి సందర్భంగా ఆ మహానేత చిత్రపటానికి పూలమాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమాజీపేట సర్పంచ్ జంకే మధు అచ్చన్నపేట ఉపసర్పంచ్ దాన తిరుపతి నమిలిగుండపల్లి ఉపసర్పంచ్ గుంటి వంశీకృష్ణ మండల ఉపాధ్యక్షులు నాగయ్య పల్లి వార్డ్ మెంబర్ తోట శేఖర్ మండల ప్రధాన కార్యదర్శి నమిలి గుండపల్లి వార్డ్ మెంబర్ జిట్టబోయిన మల్లేశం బాలరాజు పల్లి వార్డ్ మెంబర్ నేదురి లక్ష్మణ్ హనుమాజీపేట వార్డు మెంబర్ పెద్ద పెల్లి మనోజ్ జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య బూత్ అధ్యక్షులు లక్కం తిరుపతి జంగం నరేష్ బండ గోపాల్ సీనియర్ నాయకులు గుజ్జుల్ల గంగారెడ్డి మంద శేఖర్ కట్ట శ్రీధర్ నాయకులు పాల్గొన్నారు.





# వేములవాడ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా వాజ్‌పేయి జయంతి వేడుకలు

**- వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ మధ్యప్రదేశ్‌లో జన్మించిన వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు బిజెపి తరపున తొలి ప్రధానిగా దేశాభివృద్ధికి ఆయన వేసిన పునాదులు చిరస్మరణీయమని పార్టీ ఆదేశాల మేరకు ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఇదే కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్‌గా నూతనంగా ఎన్నికైన అడ్వకేట్ రేగుల రాజ్‌కుమార్ ని పార్టీ శ్రేణులు శాలువాతో ఘనంగా సన్మానించాయి ఈ కార్యక్రమంలో పిన్నింటి హనుమాన్లు మహిళా అధ్యక్షురాలు రాధిక, వాసం మల్లేశం డాక్టర్ వెంకన్న అన్నం నరసయ్య నేరెళ్ల సాయి రాజు బిల్లా కృష్ణ గుడిసె మనోజ్ మామిండ్ల లక్ష్మీరాజ్యం, రేగుల శ్రీకాంత్, యశ్వంత్ సత్తయ్య సాయి తడక రాజు జడల నరసయ్య, లాలా శేఖర్ వాణికి సంపత్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కార్యాలయం వద్ద, అలాగే నాంపల్లి గ్రామంలో బుధవారం ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు ఈ సదస్సుల్లో ఆయిల్ పామ్ పంట యొక్క ప్రాధాన్యత, ఉపయోగాలు, సాగు విధానాలు ప్రభుత్వ ప్రోత్సాహకాలు తదితర అంశాలపై రైతులకు విస్తృతంగా వివరించారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులకు కలిగే లాభాలు, దీర్ఘకాలిక ఆదాయ అవకాశాలపై నిపుణులు అవగాహన కల్పించారు.వ్యవసాయ అధికారులు పెద్ద సంఖ్యలో విచ్చేసిన రైతులు కు సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి శరత్ బాబు, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, పీఏసీఎస్ ఇంచార్జి ఛైర్మన్ రమాదేవి, మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, వేములవాడ రూరల్ మండల వ్యవసాయ అధికారి వినీత, పీఏసీఎస్ సీఈవో లక్ష్మణ్ తో పాటు తదితరులు ఉన్నారు.




# వేములవాడ జాత్ర గ్రౌండ్ లో పిచ్చికుక్కల స్వైరవిహారం

**- రాజన్న దర్శనానికి వచ్చిన 21 మంది భక్తులకు గాయాలు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో భక్తులు భయాందోళనకు గురయ్యారు పుణ్యక్షేత్రంలో ఒక పిచ్చికుక్క స్వైరవిహారం చేస్తూ కంటబడిన వారందరిపై దాడికి తెగబడింది.ఈ ఘటనలో స్వామివారి దర్శనానికి వచ్చిన సుమారు పది మంది భక్తులు తీవ్రంగా గాయపడ్డారు.రాజన్న దర్శనం కోసం రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు జాతర గ్రౌండ్ సమీపంలో ఉండగా,ఒక్కసారిగా పిచ్చికుక్క వారిపై దాడి చేసింది వెంటాడి మరీ కరవడంతో అక్కడ ఒక్కసారిగా కలకలం రేగింది.గాయపడిన వారందరినీ వెంటనే చికిత్స నిమిత్తం వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు ప్రస్తుతం వారికి వైద్యులు చికిత్స అందిస్తున్నారు జాతర గ్రౌండ్ మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో వీధి కుక్కలు పిచ్చికుక్కలు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.








# శాత్రాజ్ పల్లిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు శాంతి సందేశమిచ్చిన యుగకర్త యేసు క్రీస్తు

**- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సర్వ మానవాళికి శాంతి సందేశాన్ని ఇచ్చిన యుగకర్త ఏసుక్రీస్తు అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం శాత్రాజ్ పల్లి గ్రామంలో వేములవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు గుడిసె సదానందం ఇంట్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు భూమిపై అవతరించిన రోజును క్రిస్మస్ దినంగా జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. అనంతరం ఏనుగు మనోహర్ రెడ్డిని గుడిసె సదానందం దంపతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ 1,2వ వార్డు అధ్యక్షులు నల్ల సతీష్ రెడ్డి, గుడిసె అనిల్ కుమార్ ఐత వెంకటేశం రాజిరెడ్డి సాయి బాబు, వెంకటేష్ ప్రకాష్, శ్రీకాంత్ అక్షయ్, అభిలాష్ పాల్గొన్నారు.





# మహా పడిపూజ

**- అయ్యప్ప స్వాములు అయ్యప్ప గుడి నుండి హౌసింగ్ బోర్డ్ వరకు ఊరేగింపు...- బ్ర.శ్రీ గంగవరం ఆంజనేయశర్మ.**

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి వార్త**

కామారెడ్డి అయ్యప్ప దేవాలయం నుండి హరిహరపుత్ర అయ్యప్ప దీక్షాధారులు మరియు అనేకానేక భక్తాగ్రేసరులు నామసంకీర్తనతో వైద్యనాథముక్తి క్షేత్రమును దర్శించి తెలంగాణ కాణిపాక వరసిద్ధి వినాయకుడిగా ప్రఖ్యాతిగాంచిన మన కామారెడ్డి సంకష్ట హరమహాగణపతి క్షేత్రములో కొలువుదీరిన దేవతామూర్తులను దర్శించి పడిపూజా మహోత్సవములో పాల్గొని అనుగ్రహాశీస్సులు పొందారు.ఈ కార్యక్రమములో అర్చకబృందము, ఆలయ కమిటీ సభ్యులు,భవానీ మహిళామండలి సభ్యులు మరియు అశేష భక్తులు పాల్గొన్నారు.బ్ర.శ్రీ యజ్ఞం సంపత్కుమార శర్మ,(ప్రధానార్చకులు)సెల్ -8885299917.ఆలయ కమిటి ప్రతినిధులు కాలనీవాసులు భక్తులు అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రము,పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ(శివపురము),కామారెడ్డి (జిల్లా & మం),తెలంగాణ.



# వట్టెంల గ్రామంలో గొర్లు మేకల నట్టల నివారణ కార్యక్రమం

**- వేములవాడ వెటర్నరీ అధికారులు ఆధ్వర్యంలో**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ వట్టెంల గ్రామంలో గొర్లు మేకల యొక్క నట్టల నివారణ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రంగు వెంకటేశం గౌడ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ సోమినేని బాలు ముష్కం శ్రీనివాస్ ఎగుర్ల శ్రీనివాస్ మేకల కొమురయ్య రైతులు మరియు పశువైద్యా సిబ్బంది మాధవి పాల్గొనడం జరిగింది.



# మల్కాపూర్‌లో వెల్లివిరిసిన క్రిస్మస్ సంబరాలు

**- ప్రజలకు సర్పంచ్ కొండ యోగిత మధు శుభాకాంక్షలు**

**ఎల్లారెడ్డి,నీలగిరి వార్త**

.ఎల్లారెడ్డి మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామ ప్రజలకు సర్పంచ్ కొండ యోగిత మధు గారు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పవిత్ర దినాన ఆ దేవుని కృపాకటాక్షాలు గ్రామ ప్రజలందరిపై మెండుగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. లోకరక్షకుడైన ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, గ్రామంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఈ సందర్భంగా ప్రార్థించారు. క్రైస్తవ సోదరులతో కలిసి వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను ఘనంగా జరుపుకున్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## లక్ష్మాపూర్‌లో ఘనంగా క్రిస్మస్ సంబరాలు ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ - నాయక మంజుల సాయిలు

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి

ఎల్లారెడ్డి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో క్రిస్మస్ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ పవిత్ర వేడుకల్లో లక్ష్మాపూర్ గ్రామ సర్పంచ్ నాయక మంజుల సాయిలు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మనుషులందరూ ప్రేమ, కరుణతో కలిసిమెలిసి ఉండాలని కోరుకుంటూ గ్రామ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రైస్తవ సోదరులతో కలిసి కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకోవడమే కాకుండా, గ్రామంలో శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు మరియు క్రైస్తవ భక్తులు పాల్గొని వేడుకలను దిగ్విజయంగా నిర్వహించారు.



## వాటర్ ప్లాంట్ ప్రారంభించిన అల్లూరి

కొవ్వు రు నీలగిరి వార్తా ప్రతినిధి

తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామం లో యువ నాయకుడు ముళ్ళ మల్లి బాబు అద్వర్యం లో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను యువనేత అల్లూరి విక్రమాదిత్య ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ కోటీనిస్, జనసేన నాయకులు విత్తం నాని, గజ్జరం కు చెందిన కేసిరాజు రవి తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి గారి జయంతి వేడుకలు

జమ్మికుంట: డిసెంబర్ 25 ,నీలగిరి వార్తా

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్పేయి జయంతి వేడుకలు గాంధీ చౌరస్తాలో ఘనంగా నిర్వహించి, వాజపేయి గారి చిత్రపటానికి నివాళులు అర్పించి, కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు, కొలకాని రాజు, ఆకుల రాజేందర్ గార్లు మాట్లాడుతూ వాజపేయి గొప్ప కవిగా, దేశభక్తుడిగా, దేశం కోసం అహర్నిశలు శ్రమించి దేశం కోసం సేవ చేసిన మహనీయులు, రాజకీయ నాయకులలో అజాత శత్రువు గా పేరుగాంచిన అటల్ జీ గారని కొనియాడారు. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయని, పార్టీలు ఏర్పడతాయి, కనుమరుగవుతాయి కానీ దేశం మాత్రం శాశ్వతంగా ఉంటుందని అటల్ జీ అన్నారని గుర్తు చేశారు. అణు పరీక్షలు చేయొద్దని అమెరికా లాంటి దేశాలు హెచ్చరించిన అణు పరీక్షలు చేసి దేశ సత్తాని ప్రపంచ దేశాలకు చూపించారని, పాకిస్థాన్ పై 1999లో కార్గిల్ యుద్ధంలో వాజపేయి హయాంలో గెలిచామని, భావితరాలకు అటల్ జీ జీవితం స్ఫూర్తి అని కొనియాడారు, భారతరత్న అటల్ బీహారి వాజ్పేయి జయంతి రోజున సుపరిపాలన దినోత్సవం కేంద్రప్రభుత్వం ప్రకటించిందన్నారు.అటల్ జి ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కైలాసకొటి గణేష్, రాజేష్ ఠాకుర్, మాచనపల్లి ఉపసర్పంచ్ రమేష్ యాదవ్, బచ్చు శివకుమార్, ఇటుకాల స్వరూప, గంగాభవాని, బూరుగుపల్లి రాము, తూడి రవిచందర్, వేముల జగన్, ఉడుగుల మహెందర్, కురిమిళ్ళ అశోక్, రామస్వామి, ముకుందా సుధాకర్, యాంసాని సమ్మయ్య, మురికి మహేష్, బొజ్జ శరత్, నాగపూరి విజయ్, దొడ్డే వేణు, ముదాం సురేష్, సిరియాల విజయ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ చిన్నగొని రాధా నాగరాజ్

నీలగిరివార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:

లోకరక్షకుడు, శాంతిదూత ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ఎల్లారెడ్డి మండలం సాతేలి గ్రామంలో క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమ య్యాయి. ఈ పవిత్ర పర్వదినాన్ని పురస్క రించుకుని సాతేలి గ్రామ సర్పంచ్ చిన్నగొని రాధా నాగరాజ్ గ్రామ ప్రజ లందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి, ప్రేమల సందేశంఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఏసు క్రీస్తు బోధనలు మానవాళికి ఆదర్శప్రాయమని కొనియాడారు. లోకంలో శాంతి, కరుణ, సోదరభావం వెల్లివిరియాలని ఆయన కోరుకున్నారని, అవే విలువలతో గ్రామ ప్రజలందరూ ఐకమత్యంగా జీవించాలని ఆమె ఆకాంక్షించారు.వేడుకల్లో సర్పంచ్ సందేశం: లి సౌభాగ్యం: ఈ క్రిస్మస్ పండుగ ప్రతి ఇంటిలో వెలుగులు నింపాలని, గ్రామస్తులందరూ ఆయు రారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరుకున్నారు. లి ఐకమత్యం: మత సామరస్యానికి ప్రతీకగా అందరూ కలిసికట్టుగా పండుగ జరుపుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. లి అభివృద్ధి: క్రీస్తు దీవెనలతో సాతేలి గ్రామం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఆమె ప్రార్థించారు. చివరగా, గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరుతూ, క్రైస్తవ సోదర సోదరీమణులకు ప్రత్యేకంగా పండుగ శుభాకాంక్షలు అందజేశారు. ఈ వేడుకల్లో గ్రామ ప్రముఖులు, వార్డు సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## అఖిల భారత శ్రీ శిరిడి సాయి భక్త సమ్మేళనం

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

శ్రీ షిరిడి సాయి సేవాదళ్ హైద్రాబాద్ వారి ఆధ్వర్యంలో గతం.లో ఎన్నడూ జరగని విధంగా డిసెంబర్ 26,27 తేదీల్లో అఖిల భారత శ్రీ షిరిడి సాయి బక్త సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంది అని నిర్వాహకులు చైర్మన్ సింహాద్రి జనార్ధన రావు, ఫౌండర్ కాళ్ళ రత్నజీ రావులు తెలిపారు. బల్లిపాడు లోని కాకర్ల రామయ్య ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాళ్లపూడి రైస్ మిలర్స్ అసోసియేషన్ సౌజన్యలో తో నిర్వహించే ఈ కార్యక్రమం లో దేశం లోని వివిధ ప్రాంతాల్లో ని సాయి భక్తులు ప్రశంగాలు చేస్తారని తెలిపారు. సాయి సేవలో విశిష్ట అతిథులు కార్యక్రమం లో పాల్గొంటారని వెల్లడించారు. 26 శుక్రవారం ఉ. 7 గంటల నుండి శోభయాత్ర, మొదలు సభప్రారంభం, సాయి భజనలు, సాయి లీలాలు, వేదాంత రహస్యాలు, బాబా ప్రవచనాలు, సాయిబాబా అవతార విసిస్టత, మధ్యాహ్నం హారతి, తీర్థ ప్రసాదం, అన్నప్రసాద వితరణ, అనంతరం ప్రవచనం, భజనలు ఉపనిషత్తుల సారం, సాయి తత్త్వం, అతిథులు కు సత్కారం జరుగుతాయని అన్నారు. రెండవ రోజు శనివారం సాయి భజనలు, సాయి సచరిత్ర సాధన రహ్యాలు ప్రవచనం, గీతలపాన అన్నప్రసాదం, సాయి నామ మహిమ, నేటి సమాజం లో సాయి తత్త్వం ఆవశ్యకత, ముగింపు కార్యక్రమం, సాయి పల్లకి సేవ, ప్రసాదం వితరణ ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమమునకు భక్తులందరూ సాదరంగా ఆహ్వానిస్తున్నామని,ఈ కార్యక్రమలో అందరూ పాల్గొనాలని కోరారు. దీనికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.



# ఏళ్లు గడిచిన రోడ్డు వేయరా?

- ప్రజల బాధలు పట్టించుకోని మున్సిపల్ అధికారులు.
- స్మార్ట్ సిటీ పేరా కోట్ల రూపాయల దోపిడి.
- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

కరీంనగర్ నీలగిరి వార్తా

కరీంనగర్ నగరంలోని కట్ట రాంపూర్ నుండి కోతి రాంపూర్ వెళ్లే రహదారి గతకొన్ని సంవత్సరాలుగా వాహనాలు, పాదాచారులు నడవలేని దుస్థితిలో ఉందని దీనిని బాగు చేయడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలం చెందారని శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రోజున సిపిఐ ఆధ్వర్యంలో అద్వానంగా ఉన్న కటరాంపూర్ నుండి కోతి రాంపూర్ వెళ్లే దారిగుంతలు గా ఉన్న రోడ్డు ను పరిశీలించారు. ఈ సందర్భంగా పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో పైన పటారం లోన లోటారంలాగా రోడ్ల నిర్మాణం జరుగుతుందని ప్రధాన రహదారులను బాగు చేస్తున్నారు తప్ప అంతర్గత రహదారులను పట్టించుకునే నాధుడే కరువైందని ఆరోపించారు. అద్వానంగా ఉన్న రహదారులను మరమ్మత్తులు చేపించడంలో మున్సిపల్ అధికారులు ఘోరంగా విఫలమయ్యారని ఇంత అద్వానంగా ఉన్న రోడ్డును బాగు చేపించడంలో కమిషనర్ నిర్లక్ష్యం వహించడం సిగ్గుచేటు అన్నారు. స్మార్ట్ సిటీలో నిధులు పెట్టాం రోడ్డు వేస్తామని ప్రజలకు అబద్ధపు మాటలు చెప్పి కాలయాపన చేశారని గతంలోని ప్రజాప్రతినిధులు దీనిని ఏమాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. వందల కోట్ల నిధులు స్మార్ట్ సిటీ నుంచి వచ్చినయని రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని చెప్పుతున్నారని ఆచరణలో మాత్రం ఇది చూస్తే మనకు అర్థమవుతుందని పేర్కొన్నారు. కరీంనగర్ నగరంలో చాలా వీధుల్లో ఇలాంటి దుస్థితి ఉందని ఇది మచ్చుకేనని మున్సిపల్ అధికారులు ఇంత నిర్లక్ష్యంగా రహదారులపైవ్యవరించడం దారుణమని అన్నారు. రోడ్లు సరిగా లేకపోవడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురై రోజుకుకొక్కరు ఆసుపత్రి పాలవుతున్నారని, గుంతలు ఉండడంతో రహదారి ఏర్పడక రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో స్మార్ట్ సిటీ పనుల్లో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని దీనిపై ప్రభుత్వశీ సమగ్ర విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. వెంటనే ఈ రహదారి పనుల ను, నగరంలో అద్వానంగా మధ్యలో వదిలిపెట్టిన రోడ్లను





వెంటనే పనులు ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. లేనిపక్షంలో నగరంలోని ప్రజలతో మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని పంజాల శ్రీనివాస్ హెచ్చరించారు. లిఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు న్యాలపట్ల రాజు, కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కసిరెడ్డి మణికంఠ రెడ్డి నగర కార్యవర్గ సభ్యులు కసిబోజుల సంతోష చారి, గామినేని సత్యం, అనంతగిరి, రమేష్ మాదాసు రాములు, శంకర్ సందీప్ నాగరాజు బ్రహ్మం, శ్రీ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు

## సమానత్వ సమజం కోసం యువతరం పోరాడాలి

- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిజ్వాల పరశురాములు

తెలకపల్లి,డిసెంబర్ 25 నీలగిరి వార్తా



తెలకపల్లి సామాజిక సమానత్వం వైపు యువతరం పోరాడాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిజ్వల పరశురాములు పిలుపునిచ్చారు.గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో మనుస్మృతి దహన దినం సందర్భంగా మనుస్మృతినీ దహనం చేశారు ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుపులిజ్వాల పరశురాములు మాట్లాడుతూ మనుస్మృతి ని మట్టుపెట్టకపోతే మరో వెయ్యి ఏళ్లయిన దేశ ప్రజల మధ్య ఐక్యత అసాధ్యమని చెప్పారు ఆర్ ఎస్ ఎస్ బీజేపీ విధానాలవల్ల అసమానతలు స్థిరపరచబడతాయని అన్నారు. మనుషుల మధ్య అంతరాలకు మూలమైన మనుస్మృతి ని మనుషుల మెదలలో ఇంకిపోయి ఉందన్నారు నరనరాన మనువాదం ప్రవహిస్తుందని దానిని పారద్రోలాలని అన్నారు. తల్లి గర్భం నుండి మనుషులందరూ జన్మిస్తారని కానీ అసమాన తలన స్థిరపరచడానికి చాతుర్వర్ణ వ్యవస్థను సమాజంపై రుద్దిందన్నారు ప్రపంచంలో ఎక్కడా లేనీ కుల వ్యవస్థను దోపిడీ సాధనంగా పేదల ఐక్యతకు ఆటంకంగా కొనసాగిస్తుందని అన్నారు.ప్రపంచంలో ఎక్కడా లేనంతగా భారత దేశంలో సామాజిక అసమానతలను సృష్టించి, వివక్షతలకు కారణమైనది మను అధర్మశాస్త్రమని తెలిపారు. అంతరాలు లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్,రామస్వామి, రాములు, వెంకటయ్య, రాజు, కాశన్న తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ తెగల విద్యార్ధులు ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకోవాలి

## - నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 25 నీలగిరి వార్తా ప్రతినిధి**

2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎస్టి ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎా ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ 202526 కు సంబంధించి నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ పాఠశాలలలో చదువుతున్న అర్హులైన షెడ్యూల్డ్ తెగల విద్యార్థులు ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 5వ నుండి 8వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులకు న్యూ స్కీమ్, 9వ మరియు 10వ తరగతి గిరిజన విద్యార్థులకు రాజీవ్ విద్యా దీవెన పథకం వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఒక విద్యా సంవత్సరానికి ఉపకార వేతనాలు5వ8వ తరగతి చదువుతున్న బాలికలకు ₹1500/-5వ8వ తరగతి చదువుతున్న బాలులకు ₹1000/-9వ & 10వ తరగతి డే స్కాలర్‌లకు ₹2250/-ఉపకార వేతనాలు పొందేలా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. దరఖాస్తులు చేసుకోవడానికి ఈపాస్ వెబ్‌సైట్ అందుబాటులో ఉందని, అర్హులైన విద్యార్థులు తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తుకు కావలసిన పత్రాలు ఫోటో, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం (జిరాక్స్), ఆదాయ ధృవీకరణ పత్రం (ఒరిజినల్). విద్యార్థుల తల్లిదండ్రులు అవసరమైన ధృవపత్రాలను తమ తమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సకాలంలో అందజేయాలని కలెక్టర్ కోరారు. ఈపాస్ ద్వారా పూర్తి చేసిన దరఖాస్తులను మంజూరు నిమిత్తంనాగర్ కర్నూల్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం, నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లోనిమొదటి అంతస్తు, ఎఫ్ -27, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు



# చిన్నమారూర్ గ్రామ నూతన సర్పంచు, ఉప సర్పంచ్ నుసన్మానం చేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు

**బా.రా.స సీనియర్ నాయకులు గూడెపు శివారెడ్డి బా.రా.స సీనియర్ నాయకులు గూడెపు కాంతారెడ్డి బా.రా.స సీనియర్ నాయకులు గుండ వెంకటస్వామి**

**చిన్నంబావి మండలం నీలగిరి వార్తా**

చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారూర్ గ్రామంలో ఈ నెల 17 న జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికలలో గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గ్రామ సర్పంచ్ గా మద్దూరి శంకర్, ఉప సర్పంచ్ గా పింజారి భాష, మరియు వార్డు మెంబరులను అధిక మెజార్టీతో గెలిపించిన సందర్భంగా గెలిచిన వారందరినీ కలసి ఘనంగా పూలమాలతో శాలువతో సన్మానం చేసిన చిన్నమారురు గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు. ఈ సందర్భంగా గూడెపు శివారెడ్డి, గూడెపు కాంతారెడ్డి, గుండా వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజలు నీపై నమ్మకంతో మీకు ఓట్లు వేసి గెలిపించినందుకు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ప్రజల కోరిక మేరకు ముందుకు సాగాలని సూచించారు. గ్రామంలో ఎలాంటి రాగద్వేషాలకు తావు లేకుండా, ప్రజలతో కలిసిమెలిసి మమేకంతో పార్టీలకు అతీతంగా ముందుకు పోవాలని తెలియచేశారు. గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లతో కలిసి ఆనందం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రజలు మంచి వ్యక్తులను చూసుకొని పార్టీలకు అతీతంగాఎంపిక చేసుకుంటారని ఈ సందర్భంగా అన్నారు. గ్రామంలో ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా ముందుకు సాగాలని మరియు ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు కాంతారెడ్డి, గూడెపు శివారెడ్డి బోయ తిరుపతయ్య, మాజీ ఉప సర్పంచ్ గొల్ల బాలపీరు, మాజీ సర్పంచ్ మద్దిలేటి నాయుడు, గుండ వెంకటస్వామి, తీగలపల్లి భాస్కర్ రెడ్డి, పింజరి షాలు, పింజరి ఖలీల్, పింజరి మహమూద్, పోగుల కురుమయ్య, మద్దెల సుభాష్, మద్దూరి రాజు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# చిన్నమారూర్ గ్రామ నూతన సర్పంచు, ఉప సర్పంచ్ ను సన్మానం చేసిన

**సీనియర్ నాయకులు గూడెపు శివారెడ్డి సీనియర్ నాయకులు గూడెపు కాంతారెడ్డి సీనియర్ నాయకులు పింజరి ఆటో పెద్ద ఖాజా సీనియర్ నాయకులు పింజారి శాలు అల్లీపిర్**

**చిన్నంబావి మండలం నీలగిరి వార్తా**

చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారూర్ గ్రామంలో ఈ నెల 17 న జరిగిన స్థానిక సర్పంచ్ ఎన్నికలలో గ్రామ ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గ్రామ సర్పంచ్ గా మద్దూరి శంకర్, ఉప సర్పంచ్ గా పింజారి భాష, మరియు వార్డు మెంబరులను అధిక మెజార్టీతో గెలిపించిన సందర్భంగా గెలిచిన వారందరినీ కలసి ఘనంగా పూలమాలతో శాలువతో సన్మానం చేసిన చిన్నమారురు గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు. ఈ సందర్భంగా గూడెపు శివారెడ్డి, గూడెపు కాంతారెడ్డి, పింజరి పెద్ద ఖాజా, పింజారి శాలు, మాట్లాడుతూ ప్రజలు మీపై నమ్మకంతో మీకు ఓట్లు వేసి గెలిపించినందుకు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ప్రజల కోరిక మేరకు ముందుకు సాగాలని సూచించారు. ప్రజలతో కలిసిమెలిసి మమేకంతో పార్టీలకు అతీతంగా ముందుకు పోవాలని తెలియచేశారు. గ్రామాల్లో ప్రజలు మంచి వ్యక్తులను చూసుకొని పార్టీలకు అతీతంగా ఎంపిక చేసుకుంటారని ఈ సందర్భంగా అన్నారు. గ్రామంలో ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా ముందుకు సాగాలని మరియు ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు కాంతారెడ్డి, గూడెపు శివారెడ్డి, పింజారి పెద్ద ఖాజా, మాజీ ఉప సర్పంచ్ గొల్ల బాలపీరు, మాజీ సర్పంచ్ మద్దిలేటి నాయుడు, గుండ వెంకటస్వామి, తీగలపల్లి భాస్కర్ రెడ్డి, పింజరి షాలు, పింజరి ఖలీల్, పింజరి మహమూద్, పోగుల కురుమయ్య, మద్దెల సుభాష్, మద్దూరి రాజు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# ఎల్లంపేట సర్పంచి గండి రాధమ్మనుసన్మానించిన ఎల్లంపేట హై స్కూల్ 92- 93 పదో తరగతి విద్యార్థులు

బేస్తవారం రోజున నూతనంగా గెలిచిన మా సహచరుడు గండి మహేష్ మా క్లాస్ మెంట్ గండి పరమేష్ వారి మాతృమూర్తి అయిన ఎల్లంపేట సర్పంచ్ గండి రాధమ్మను ఎల్లంపేట హైస్కూల్ 92 93 10వ తరగతి విద్యార్థులు ఈరోజు శాలువతో కప్పి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా సహచరుడు గండి మహేష్ మా క్లాస్ మెంట్ అయిన గండి పరమేష్ వాళ్ళ మాతృమూర్తి గండి రాధమ్మ ఎల్లంపేట గ్రామ సర్పంచిగా ఎన్నికైనందుకు మాకెంతో గర్వకారణంగా ఉందని వారు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు అలాగే గండి రాధమ్మ పుత్రులు గండి మహేష్ మరియు పరమేశుల ను కూడా శాలువాతో సన్మానించారుఈ సందర్భంగా మహేష్ పరమేష్ మాట్లాడుతూ మాకు ఈ విజయాన్ని అందించిన ఎల్లంపేట గ్రామ ప్రజానీకాన్ని ఎప్పుడు మరువలేమని వారు మాకు అందించిన విజయానికి కచ్చితంగా గ్రామ ప్రజానీకాన్ని గ్రామాన్ని ఎప్పుడు అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని ఈ సందర్భంగా గ్రామ ప్రజానీకానికి ఈ సన్మానం చేస్తున్న మీకు మరోసారి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను వారన్నారుఈ కార్యక్రమంలో గండి అశోక్ శోభన్ దుండి వీరన్న పుణ్యపుర్తి మల్లయ్య శ్రీరాములు బౌసింగ్ రవి వెంకన్న నరసయ్య తదితరులు పాల్గొన్నారు



# బాల్య తండ సర్పంచి జరుపుల కాలునాయకుని సన్మానించిన

**క్లాస్మేట్స్ ఎల్లంపేట 92- 93పదవ తరగతి విద్యార్థులు**

బేస్తవారం రోజున మరిపెడ మండలం బాల్య తండా గ్రామానికి నూతనంగా సర్పంచిగా విజయం సాధించిన మా క్లాస్ మెంట్ జన విజ్ఞాన వేదిక మరిపెడ మండల కమిటీ గౌరవ సలహాదారులు ప్రజాక్షేత్రంలో పనిచేస్తున్న ప్రజల మనిషి నూతన బాల్య తండా సర్పంచ్ జరుకుల కాలు నాయక్ ను ఈరోజు ఎల్లంపేట హై స్కూల్ 92 - 93 పూర్వ విద్యార్థులు సాల్వతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా క్లాస్ మెంట్స్ మాట్లాడుతూ మా క్లాస్ మెంట్ జరుకుల కాలు నాయక్ సర్పంచి కావడం మా క్లాస్మెంట్స్ అందరికీ చాలా ఆనందకరంగా ఉందని క్లాస్మేట్స్ అందరూ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా నూతనంగా గెలిచిన సర్పంచ్ జరుకుల కాలు నాయక్ మాట్లాడుతూ నా గెలుపు ప్రజల గెలుపుని నాకు చేస్తున్న ఈ సన్మానం ప్రజలకే దక్కాలని నాకు గెలుపు అందించిన నా గ్రామ ప్రజానీకానికి ఎల్లవేళలా అండ దండగ ఉంటానని నా యొక్క గ్రామ ప్రజానీకానికి హామీ ఇస్తున్నానని వారన్నారు అంతే కాకుండా నా విజయాన్ని కాంక్షిస్తూ పనిచేసిన పతి వ్యక్తికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని వారన్నారు అంతే కాకుండా నా విజయాన్ని తెలుసుకొని నాకి ఘన సన్మానాన్ని చేసిన నా క్లాస్ మెంట్స్ అందరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలియజేసుకుంటానని వారన్నారు ఈ సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమంలో 92 - 93 బ్యాచ్ పాల్గొన్నారు




# ఉద్యమ కారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీని అమలు చేయాలి

**సూర్యాపేట, టియు జెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోతి మాధవి**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25 ,నీలగిరి వార్తా**

తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ (టియుజెఎసి) ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల గౌరవం - తెలంగాణ ఆత్మగౌరవ నినాదంతో హైదరాబాద్ బషీర్ బాగ్ లో ఈనెల 28న నిర్వహిస్తున్న ఉద్యమ కళాకారుల ధూం ధాం బహిరంగ సభ కరపత్రాన్ని సూర్యాపేట లో టియు జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోతి మాధవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్యాగాల తెలంగాణలో అమరుల త్యాగానికి గౌరవం దక్కలేదని స్వరాష్ట్రం కోసం అన్ని వదులుకొని ఉద్యమించిన ఉద్యమకారులకు ఉద్యోగం,ఉపాధి లేక రోడ్డున పడ్డ పరిస్థితిని చూస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యమకారులకు, కళాకారులకు అన్యాయం జరిగిందని పోరాడుతున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు మద్దతుగా నిలిచి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఉద్యమకారుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ఉద్యమకారులకు కల్పించే అవకాశాలను కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో సైతం పెట్టడం జరిగింది. ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే ఉద్యమకారులకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడిచిన ఉద్యమకారులకు, కళాకారులకు ఇచ్చిన హామీలపై అతి,గతి లేదన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఉద్యమకారుల గౌరవాన్ని తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టాలన్నారు. ఆరు గ్యారంటీలో భాగంగా 250 గజాల ప్లాటు ప్రకటించారు నెలకు గౌరవ వేతనమన్నారు,గుర్తింపు కార్డులు ఉద్యోగమన్నారు. ఉద్యమకారుల,కళాకారుల సమస్యలను విస్మరించి, అవమానపరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గద్దె దింపుడు ఖాయమన్నారు. ఈనెల 28న హైదరాబాద్ వేదికగా ప్రభుత్వానికి స్పష్టమైన హెచ్చరిక జారీ చేస్తామని తెలిపారు. కావున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులు,కళాకారులు పెద్ద ఎత్తున నెల 28న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న బషీర్ బాగ్ తెలంగాణ బహిరంగ సభ కు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమం లోరాష్ట్ర నాయకులు మామిడి మైసయ్య, వైస్ చైర్మన్ లింగంపల్లి మురళి, కోఆర్డినేటర్ కె రాజేంద్రప్రసాద్, జిల్లా నాయకులు కోక బక్కయ్య, కోక గురువయ్య, కోక వెంకన్న, కోనంకి వెంకటేశ్వర్లు, ఎండి సలీం ఎండి అమీర్, బైరబోయిన వెంకటేశ్వర్లు, ఎస్కే షాందు పాషా తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్మస్ పండుగ సందర్భంగా దుస్తుల పంపిణి చేసిన డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు)

**జమ్మికుంట: డిసెంబర్ 25 నీలగిరి వార్తా**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్ లో క్రిస్మస్ పండుగ సందర్భంగా సైదాబాద్ గ్రామానికి చెందిన కండే సుమలత పట్టు చీర, శాంతి, అమరపాలి ఇద్దరి కుమార్తెలకు ఒక్కొక్కరికి రెండు డ్రెస్ లు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా, రంజాన్, క్రిస్మస్ పండుగలకు నిరుపేదలను గుర్తించి వారికి నూతన దుస్తులను అందజేయడం ఆనందకరమని తెలిపారు, సుమలతకు గత నాలుగు సంవత్సరాల క్రితం బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతు పేదరికంలో కృంగిపోయి డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) ఆశ్రయించగా వారి కుటుంబ బాధ్యత, వారి పిల్లల చదువుల బాధ్యత గత మూడు సంవత్సరాలుగా సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో ఉచిత విద్య, ఉచిత వ్యాన్ సౌకర్యంతో చదివిస్తున్నారని, వారికి కావలసిన స్కూలు యూనిఫాం నోట్ బుక్స్ టెక్స్ట్ బుక్స్ దాతల సహాయంతో ప్రతి సంవత్సరం అందిస్తున్నానని తెలియజేశారు. ఇలాంటి నిరుపేదలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అని వారన్నారు.



# ఘనంగా క్రిస్మస్ వేడుకలుప్రేమ,కరుణ, మానవత్వానికి ప్రతీక క్రిస్మస్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 25, నీలగిరి వార్తా**

ప్రేమ, కరుణ, మానవత్వానికి ప్రతీకగా నిలిచే క్రిస్మస్ పండుగను ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నామని స్వస్థ మందిరం ప్రేమ మందిరం ఏసు రక్షించును యేసు స్వస్థపరచునుఅని పాస్టర్ మణిదాస్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో సీతారాంపురంలో మన్నూరి శోభ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని వృద్ధులకు చీరలు పంపిణీ చేసి అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి, క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నూరి శోభ, తన్నీరు జ్యోతి, తన్నీరు రమేష్, మొల్క అనుష,మొల్క శ్రీకాంత్, మన్నురి కవిత, వేణు తదితరులు పాల్గొన్నారు.



# ఇంగ్లాండ్‌తో బాక్సింగ్ డే టెస్ట్ కు ఆసీస్ రెడీ





యాషెస్ సిరీస్ 2025-26లో ఇప్పటికే 3-0తో ఆధిక్యంలో ఉండి సిరీస్‌ను కైవసం చేసుకున్న ఆస్ట్రేలియా, ఇప్పుడు ఇంగ్లాండ్‌ను క్లీన్ స్వీప్ చేసే దిశగా అడుగులు వేస్తోంది. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా డిసెంబర్ 26 నుంచి ప్రారంభం కానున్న ప్రతిష్ఠాత్మక 'బాక్సింగ్ డే' టెస్టు కోసం ఆస్ట్రేలియా ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. సాధారణంగా స్పిన్నర్లకు సహకరించే చరిత్ర ఉన్న ఎంసీజీ పిచ్‌పై, ఈసారి ఒక్క స్పిన్నర్ కూడా లేకుండా కేవలం నలుగురు స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్లతో బరిలోకి దిగాలని నిర్ణయించుకుంది. గాయపడిన స్టార్ స్పిన్నర్ నాథన్ లైయన్ స్థానంలో జట్టులోకి వచ్చిన యువ స్పిన్నర్ టాడ్ మర్ఫీని తుది జట్టు నుంచి తప్పించారు. మెల్‌బోర్న్ పిచ్‌పై ఉన్న పచ్చిక, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్ ఈ నిర్ణయం తీసుకున్నారు.'ప్రస్తుతం పిచ్‌పై ఉన్న గడ్డి చూస్తుంటే ఇది సీమ్ బౌలర్లకు స్వర్గధామంలా కనిపిస్తోంది. అందుకే మేం స్పిన్నర్ లేకుండా నలుగురు పేసర్లతో వెళ్లాలని నిర్ణయించుకున్నాం,' అని స్మిత్ మీడియాకు వెల్లడించారు.సుమారు నాలుగేళ్ల విరామం తర్వాత వెస్టర్న్ ఆస్ట్రేలియా వేగశీలి జై రిచర్డ్సన్ టెస్ట్ క్రికెట్‌లోకి అడుగుపెట్టే అవకాశం ఉంది. అతనితో పాటు స్థానిక హీరో స్కాట్ బోలాండ్, స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ జట్టును ముందుండి నడపనున్నారు. మిగిలిన ఒక స్థానం కోసం మైఖేల్ నెసెర్, బ్రెండన్ డాగెట్ మధ్య పోటీ నెలకొంది. గతంలో అడిలైడ్ టెస్టులో రిచర్డ్సన్ ఐదు వికెట్లతో చెలరేగి ఇంగ్లాండ్‌ను దెబ్బతీసిన సంగతి తెలిసిందే.రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌కు పనిభారం కారణంగా విశ్రాంతినివ్వడంతో, స్టీవ్ స్మిత్ మరోసారి జట్టు పగ్గాలు చేపట్టారు. అడిలైడ్ టెస్టులో రాణించిన వెటరన్ ఓపెనర్ ఖవాజా తన స్థానాన్ని నిలబెట్టుకోగా, జోష్ ఇంగ్లిస్ బెంచ్‌కే పరిమితం కావాల్సి వచ్చింది.ఇప్పటికే సిరీస్ కోల్పోయిన ఇంగ్లాండ్ జట్టుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ గాయం కారణంగా సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. ఎంసీజీలో ఒక స్పెషలిస్ట్ స్పిన్నర్ లేకుండా ఆస్ట్రేలియా బరిలోకి దిగడం చాలా అరుదు. గతంలో షేన్ వార్న్, నాథన్ లైయన్ ఇక్కడ ఎన్నో అద్భుతాలు చేశారు. అయితే, ప్రస్తుత ఆసీస్ పేస్ అటాక్ ఫామ్ చూస్తుంటే, బజ్‌బాల్ వ్యూహంతో వస్తున్న ఇంగ్లాండ్‌ను మరోసారి ఇబ్బంది పెట్టడం ఖాయంగా కనిపిస్తోంది.ఆస్ట్రేలియా జట్టు: ట్రావిస్ హెడ్, జేక్ వెదరాల్డ్, మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్ (కెప్టెన్), ఉస్మాన్ ఖవాజా, అలెక్స్ కారీ, కామెరాన్ గ్రీన్, మైఖేల్ నెసెర్, మిచెల్ స్టార్క్, జై రిచర్డ్సన్, బ్రెండన్ డాగెట్, స్కాట్ బోలాండ్.ంగ్లాండ్ జట్టు: జాక్ క్రాలీ, బెన్ డకెట్, జాకబ్ బెథెల్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జమీ స్మిత్, విల్ జాక్స్, గస్ అట్కిన్సన్, బ్రైడన్ కార్స్, జోష్ టంగ్.

# చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. లిస్ట్ ఏ క్రికెట్‌లో అత్యంత వేగంగా 16 వేల పరుగుల మైలురాయి అందుకున్న తొలి బ్యాటర్‌గా నిలిచాడు. 15 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో బరిలోకి దిగిన విరాట్ కోహ్లీ.. బుధవారం బెంగళూరులోని బీసీసీఐ సెంట్రల్ ఆఫ్ ఎక్సెలెన్స్ మైదానం వేదికగా ఆంధ్ర జట్టుతో జరిగిన తొలి మ్యాచ్‌లో శతకంతో చెలరేగాడు. 101 బంతుల్లో 14 ఫోర్లు, 3 సిక్స్‌లతో 131 పరుగులు చేసాడు. ఈ మ్యాచ్ ద్వారా లిస్ట్-ఏ క్రికెట్‌లో కోహ్లీ 16 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఇప్పటి వరకు కోహ్లీ 343 లిస్ట్ ఏ మ్యాచ్‌ల్లో 16130 పరుగులు చేశాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో కోహ్లీ కంటే ముందు ఏడుగురు బ్యాటర్లు ఉన్నారు. భారత్ తరపున 308 అంతర్జాతీయ వన్డేల్లో 53 శతకాలు, 76 హాఫ్ సెంచరీలతో సాయంతో 14,557 పరుగులు చేసిన కోహ్లీ.. ఢిల్లీ తరపున 14 విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్‌ల్లో 5 శతకాలు, 3 హాఫ్ సెంచరీలతో సహా 950 పరుగులు చేశాడు. అయితే లిస్ట్-ఏ క్రికెట్‌లో ఇంగ్లండ్‌కు చెందిన గ్రాహం కూచ్ లిస్ట్ ఏ క్రికెట్‌లో టాప్ స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. 1973-97 మధ్య అతను 613 మ్యాచ్‌లు ఆడి 22,211 పరుగులు చేశాడు. ఇంగ్లండ్‌కే చెందిన గ్రాహం హిక్ 651 మ్యాచ్‌ల్లో 22,059 పరుగులతో రెండో స్థానంలో నిలిచాడు. భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ 1989-2012 మధ్య 551 లిస్ట్ ఏ మ్యాచ్‌ల్లో 21.999 పరుగులు చేశాడు. ఇందులో 18426 పరుగులు అంతర్జాతీయ వన్డేల్లో సాధించాడు.శ్రీలంక మాజీ కెప్టెన్ కుమార సంగక్కర 529 లిస్ట్ ఏ మ్యాచ్‌ల్లో 19,456 పరుగులు, విండీస్ బ్యాటర్ వివ్ రిచర్డ్స్ 1973-1993 మధ్య 500 లిస్ట్-ఏ మ్యాచ్‌ల్లో 16,995 పరుగులు, ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ 456 లిస్ట్ ఏ మ్యాచ్‌ల్లో 16363 పరుగులు చేశాడు. వెస్టిండీస్‌కు చెందిన గోర్డాన్ గ్రీనిడ్జ్ 440 లిస్ట్ ఏ మ్యాచ్‌ల్లో 16349 పరుగులతో కోహ్లీ కంటే ముందున్నారు.గత ఐదు వన్డే మ్యాచ్‌ల్లో విరాట్ కోహ్లీకి ఇది మూడో శతకం కావడం గమనార్హం. లిస్ట్-ఏ క్రికెట్‌లో విరాట్ కోహ్లీ 330 ఇన్నింగ్స్‌ల్లో 58 శతకాలు నమోదు చేశాడు. సచిన్ 60 సెంచరీల రికార్డ్‌కు రెండు శతకాల దూరంలో నిలిచాడు. విరాట్ కోహ్లీ శతకంతో ఈ మ్యాచ్‌లో ఢిల్లీ 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది.







# రోహిత్ శర్మ సూపర్ సెంచరీ

స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ విజయ్ హజారే తొలి మ్యాచ్‌లోనే సెంచరీ బాదాడు. సోమవారం జైపుర్ వేదికగా సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ 62 బంతుల్లోనే శతకం పూర్తి చేశాడు. 237 పరుగుల లక్ష్య ఛేదనలో రోహిత్ శర్మ 94 బంతుల్లో 155 పరుగులు చేశాడు. ఇందులో 18 ఫోర్లు, 9 సిక్స్‌లు ఉన్నాయి. రోహిత్ భారీ సెంచరీతో చెలరేగడంతో ముంబయి 30.3 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి టా÷-గ్గం÷ట్?ను ఛేదించింది. భారీ సెంచరీతో మ్యాచ్ విజయంలో కీలక పాత్ర పోషించిన రోహిత్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డ్ దక్కింది. దాదాపు ఏడేళ్ల తర్వాత విజయ్ హజారే మ్యాచ్?లో బరిలోకి దిగిన హిట్?మ్యాన్ తొలి మ్యాచ్?లోనే సెంచరీ సాధించడం విశేషం. కాగా, రోహిత్ లిస్ట్ ఏ వన్డే కెరీర్?లో అతడికి ఇదే వేగవంతమైన సెంచరీ. ఇంతకుముందు 2023లో బంగ్లాదేశ్‌పై రోహిత్ 63 బంతుల్లో సెంచరీ చేశాడు. ఇప్పటిదాకా లిస్ట్? ఏ కెరీర్?లో 37 సెంచరీలు సాధించాడు. తాజా సెంచరీతో హిట్ మ్యాన్ ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఇందులో అంతర్జాతీయ వన్డేల్లో 33 సెంచరీలు కాగా, డొమెస్టిక్ కెరీర్?లో ఇది నాలుగో శతకం. తొలుత బ్యాటింగ్ చేసిన సిక్కిం నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 236 పరుగులు చేసింది. ఇక ఇదే టోర్నీలో రోహిత్ శర్మ ఇంకో మ్యాచ్ కూడా ఆడనున్నాడు. డిసెంబర్ 26న ఉత్తరాఖండ్?తో మ్యాచ్?లో హిట్?మ్యాన్ బరిలో దిగనున్నాడు.రోహిత్ ఈ మ్యాచ్?లో ఆడుతుండడంతో స్టేడియం వద్దకు భారీగా ఫ్యాన్స్ చేరుకున్నారు. 3 వేల మందికి స్టేడియంలో అనుమతి ఇవ్వనున్నట్లు తొలుత నిర్వాహకులు ప్రకటించారు. దీంతో ఏకంగా 10 వేలకుపైగా అభిమానులు మైదానం వద్దకు చేరుకున్నారు. దీంతో స్టేడియం వద్ద భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అభిమానుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో దాదాపు అందర్నీ లోపలికి అనుమతించారు. రోహిత్ ఆడుతున్నంతసేపూ ఫ్యాన్స్ 'ముంబయి కా రాజా', 'రోహత్, రోహిత్' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.మరోవైపు, ఆంధ్ర- దిల్లీ మ్యాచ్?లో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సైతం శతకంతో అలరించాడు. దిల్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్న విరాట్ (131 పరుగులు, 101 బంతుల్లో) సెంచరీ నమోదు చేశాడు. ఆంధ్ర నిర్దేశిరచిన 299 పరుగుల ఛేదనలో విరాట్ అదిరే బ్యాటింగ్?తో ఆకట్టుకున్నాడు. మరో బ్యాటర్ నితీశ్ రాణాతో కలిసి రెండో వికెట్?కు 150? పరుగులు జోడించాడు. జట్టు స్కోర్ 274 వద్ద సత్యనారాయణ రాజు బౌలింగ్?లో విరాట్ ఔటయ్యాడు. నితీశ్ రాణా (77 పరుగులు) కూడా హాఫ్ సెంచరీతో రాణించాడు.కాగా, ఈ ఇన్నింగ్స్?తో విరాట్ లిస్ట్? ఏ కెరీర్?లో 16 వేల పరుగుల క్లబ్?లో చేరాడు. ఈ క్రమంలో సచిన్ తెందుల్కర్ తర్వాత ఈ ఘనత సాధించిన భారత రెండో బ్యాటర్?గా నిలిచాడు. 343 మ్యాచ్?ల్లో విరాట్ 16 వేల పరుగుల మైలురాయి అందుకున్నాడు. ఓవరాల్?గా ఈ ఘనత సాధించిన తొమ్మిదో బ్యాటర్?గా నిలిచాడు. విరాట్ కంటే ముందు గ్రాహం గూచ్, గ్రేమ్ హిక్, సచిన్ తెందుల్కర్, కుమార సంగక్కర, సర్ వివియన్ రిచర్డ్స్, రికీ పాంటింగ్, గోర్డాన్ గ్రీనిడ్జ్, సనత్ జయసూర్య ఈ ఫీట్ అందుకున్నారు.

# శుభ్‌మన్ గిల్ ఈ ఏడాది పరుగుల రారాజు

క్రికెట్ చరిత్రలో 2025 ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుంది. ఛాంపియన్స్ ట్రోఫీ విజయం నుంచి ఆసియా కప్ వరకు టీమిండియా అప్రతిహత విజయాలను అందుకుంది. అయితే ఈ విజయాల్లో కీలక పాత్ర పోషించింది మాత్రం భారత బ్యాటర్ల అద్భుతమైన సెంచరీలే. ముఖ్యంగా సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను వెనక్కి నెట్టి యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ ఈ ఏడాది పరుగుల రారాజుగా నిలిచాడు.7 సెంచరీలు 2025లో భారత జట్టు తరపున అత్యధిక సెంచరీలు బాదిన ఆటగాడిగా శుభ్‌మన్ గిల్ అగ్రస్థానంలో నిలిచాడు. మూడు ఫార్మాట్లు కలిపి గిల్ మొత్తం 7 సెంచరీలు సాధించాడు. ఇందులో అత్యధికంగా టెస్టుల్లో 5 సెంచరీలు ఉండగా, వన్డేల్లో 2 సెంచరీలు ఉన్నాయి. గిల్ ఈ ఏడాది ఇంగ్లాండ్‌పై ఒకే మ్యాచ్‌లో రెండు సెంచరీలు (161, 269) చేసి రికార్డు సృష్టించాడు.4 సెంచరీలు మరో యువ సంచలనం యశస్వి జైస్వాల్ ఈ ఏడాది 4 సెంచరీలతో రెండో స్థానంలో నిలిచాడు. టెస్టుల్లో తన ఆధిపత్యాన్ని కొనసాగించడమే కాకుండా, 2025లో తన వన్డే కెరీర్‌లో మొదటి సెంచరీని కూడా నమోదు చేయడం విశేషం. 3 సెంచరీలు కింగ్ కోహ్లీ ఈ ఏడాది టీ20ల నుంచి తప్పుకున్నప్పటికీ, వన్డే ఫార్మాట్‌లో తన విశ్వరూపాన్ని చూపించాడు. మొత్తం 3 అంతర్జాతీయ సెంచరీలు (అన్నీ వన్డేలే) సాధించి ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. ముఖ్యంగా దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో తన 52వ వన్డే సెంచరీ బాది, సచిన్ టెండూల్కర్ రికార్డును అధిగమించాడు.3 సెంచరీలు గాయం నుంచి కోలుకుని జట్టులోకి వచ్చిన కేఎల్ రాహుల్ కూడా ఈ ఏడాది తన సత్తా చాటాడు. టెస్టులు, వన్డేల్లో కలిపి మొత్తం 3 సెంచరీలు బాది నాలుగో స్థానంలో నిలిచాడు.2 సెంచరీలు టీమిండియా మాజీ సారథి రోహిత్ శర్మ మరియు వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ చెరో 2 సెంచరీలతో ఈ జాబితాలో ఐదో స్థానంలో ఉన్నారు. రోహిత్ తన అనుభవంతో జట్టుకు అండగా నిలవగా, పంత్ టెస్టుల్లో తన దూకుడైన ఆటతీరుతో శతకాలు సాధించాడు.మొత్తానికి 2025 సంవత్సరం శుభ్‌మన్ గిల్ కెరీర్‌లో అత్యుత్తమ ఏడాదిగా నిలిచింది. ఒకవైపు టెస్టులు, వన్డేల్లో పరుగుల వరద పారించిన గిల్, మరోవైపు టీ20 ఫార్మాట్‌లో మాత్రం ఫామ్ లేమితో జట్టులో చోటు కోల్పోయాడు. అయినప్పటికీ, అంతర్జాతీయ క్రికెట్‌లో రోహిత్, విరాట్‌ల వారసుడిగా గిల్ తన ముద్ర వేయడంలో విజయవంతమయ్యాడు.






# బైరాన్‌పల్లి పోరాటానికి తెర రూపం ఆకట్టుకునేలా ఛాంపియన్ స్టోరీ

ఈ ఏడాది చివరి వారంలో అందరి దృష్టిని ఆకర్షించిన చిత్రాల్లో 'ఛాంపియన్' కూడా ఒకటి. రోషన్ హీరోగా నటించిన ఈ సినిమాని ప్రదీప్ అద్వైతం తెరకెక్కించారు. 'మహానటి', 'సీతారామం' లాంటి విజయాల తర్వాత స్వప్న దత్ నిర్మించారు. చిత్రంలోని పాటలు బాగా పాపులర్ కావడంతో సినిమాపై సర్వత్రా ఆసక్తి న ఎలకొంది. హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోతున్న రోజులవి. రజాకార్ల దౌర్జన్యాలకు తెలంగాణ పల్లెలన్నీ చిగురుటాకులా వణికిపోతుండగా.. బైరాన్‌పల్లిలాంటి కొన్ని ఊళ్లు మాత్రం నిజాంకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడుతున్నాయి. అదే సమయంలో సికింద్రాబాద్‌కు చెందిన ఆంగ్లో ఇండియన్ కుర్రాడు మైఖేల్ సి.విలియమ్స్ (రోషన్) ఫుట్‌బాల్ ఆటగాడిగా ఎంతో పేరు తెచ్చుకుంటాడు. తన ప్రతిభతో ఇంగ్లాండ్ మాంచెస్టర్ ఫుట్‌బాల్ క్లబ్‌లో ఆడే అవకాశాన్ని అందుకుంటాడు. కానీ, మైఖేల్ తండ్రి నేపథ్యం కారణంగా తను లీగల్‌గా ఆ దేశానికి వెళ్లే దారులు మూసుకుపోతాయి. దీంతో ఎలాగైనా సరే 20 రోజుల్లో ఇంగ్లాండ్‌కు వెళ్లేందుకు అక్రమ మార్గం ఎంచుకుంటాడు. దానికోసం తను ముందుగా విదేశాల నుంచి వచ్చిన కొన్ని ఆయుధాల్ని అక్రమంగా హైదరాబాద్ నుంచి బీదర్‌కు చేర్చాల్సి ఉంటుంది. మరి ఆ పని పూర్తి చేసి.. ఇంగ్లాండ్ వెళ్లాలనుకున్న మైఖేల్ దారి తప్పి బైరాన్‌పల్లికి వెళ్లడానికి కారణమేంటి?యుద్ధమంటే నచ్చని అతను ఆ ఊరి వాళ్లతో కలిసి రజాకార్లపై పోరుకు ఎందుకు సిద్ధమయ్యాడు? బైరాన్‌పల్లి గ్రామస్థుల పోరాటాన్ని అణగదొక్కి.. వాళ్లను అంతం చేసేందుకు ఖాసిం రజ్వీ రంగంలోకి దింపిన బాబు దేశ్‌ముఖ్ (సంతోష్ ప్రతాప్)తో మైఖేల్‌కు ఉన్న విరోధం ఏంటి? ఈ కథలో రాజిరెడ్డి (నందమూరి కల్యాణ్ చక్రవర్తి), తాళ్లపూడి చంద్రకళ (అనస్వర రాజన్), సుందరయ్య (మురళీ శర్మ) తదితరుల పాత్రలకున్న ప్రాధాన్యత ఏంటి? అన్నది మిగిలిన కథ. నిజాం నిరంకుశ పాలనలో రజాకార్ల అకృత్యాలకు ఎదురొడ్డి నిలిచి.. వీరోచితంగా పోరాడిన ఘనత, చరిత్ర బైరాన్‌పల్లి సొంతం. అప్పట్లో ఆ ఊరి వాసులు సాగించిన స్ఫూర్తిదాయక పోరాటాన్ని.. ప్రాణత్యాగాలను ఈ 'ఛాంపియన్'తో ఉద్వేగభరితంగా మనసులకు హత్తుకునేలా తెరపై చూపించారు దర్శకుడు ప్రదీప్ అద్వైతం. నిజానికిది తెలిసిన కథైనప్పటికీ.. దాన్ని ఓ ఆటగాడి కోణం నుంచి నడిపిన విధానం.. అందులో ఓ స్వచ్ఛమైన ప్రేమకథను అల్లుకున్న తీరు.. ఆఖరికి వీళ్ల ప్రయాణాన్ని ఎంతో సహజంగా పోరు బాట వైపు నడిపించిన విధానం సినిమాకి కొత్తదనాన్ని ఇచ్చాయి. ఇది విప్లవం, పోరాటం నేపథ్యాలతో ముడిపడినా ఆద్యంతం మంచి భావోద్వేగాలతో నిండిన డ్రామాలా ముందుకు సాగడానికి దర్శకుడు ఎంచుకున్న ఈ పంథానే ప్రధాన కారణం. సర్దార్ వల్లభభాయ్ పటేల్.. హైదరాబాద్ సంస్థానాన్ని దేశంలో విలీనం చేసేందుకు చేసే ప్రయత్నాలతో సినిమా ఆసక్తికరంగా మొదలవుతుంది. ఆ వెంటనే నిజాం నిరంకుశ పాలనను.. రజాకార్ల దౌర్జన్యాల్ని కళ్లకు కట్టారు.

## ప్రభాస్ అభిమానులకు కిక్కు రాజే యువరాజే సాంగ్ ప్రోమో విడుదల




యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న లేటెస్ట్ హర్రర్ కామెడీ ఎంట్టంల్గ÷నర్ 'ది రాజా సాబ్'. టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని చిత్ర యూనిట్ ఒక స్పెషల్ గిఫ్ట్‌ను అభిమానులకు అందించింది. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఈ చిత్ర నిర్మాణ సంస్థ 'పీపుల్ మీడియా ఫ్యాక్టరీ' ఒక బ్యూటిఫుల్ మ్యూజికల్ సర్ప్రైజ్‌ను విడుదల చేసింది. 'రాజే యువరాజే..' అంటూ సాగే పాట ప్రోమోను రిలీజ్ చేస్తూ, ప్రభాస్ వింటేజ్ లుక్స్‌తో ఫ్యాన్స్‌ను ఖుషీ చేసింది. ఈ పాటలో థమన్ అందించిన సంగీతం మ్యాజికల్ గా ఉందని సోషల్ మీడియాలో చర్చ నడుస్తుంది. ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ ముగ్గురు భామలు నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని జనవరి 9న గ్రాండ్‌గా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతుంది చిత్రబృందం.






## జైలర్-2లో షారూఖ్ గెస్ట్ రోల్

### సీక్రెట్ బయటపెట్టిన మిథున్

రజనీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన 'జైలర్' బ్లాక్‌బస్టర్ హిట్‌ను అందుకున్న ఈ సినిమా ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకుంది. ఇప్పుడొస్తున్న సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. వాటిని సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి రెట్టింపు చేశారు. 'జైలర్'లో పలు భాషలకు చెందిన అగ్రతారలు అతిథి పాత్రల్లో మెరిసిన విషయం తెలిసిందే. రెండో భాగంలోనూ ఆ సందడి కొనసాగనుంది. సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి కూడా ఇందులో కీలకపాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఆయన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'జైలర్ 2' భారీ స్థాయిలో రానుందన్నారు. ఇందులో మోహన్‌లాల్, షారుక్ ఖాన్, రమ్యకృష్ణ, శివరాజ్‌కుమార్‌లు అతిథిపాత్రల్లో కనిపించనున్నట్లు తెలిపారు. దీంతో షారుక్ ఇందులో ఉన్నట్లు ఎన్నోరోజుల నుంచి వస్తోన్న వార్తలకు బలం చేకూరినట్లైంది. తన పాత్ర గురించి ఇటీవల శివరాజ్‌కుమార్ కూడా మాట్లాడారు. 'మొదటి భాగం ఎక్కడ ఆగిపోయిందో అక్కడి నుంచే సీక్వెల్ ప్రారంభమవుతుంది. పార్ట్2లో నా పాత్ర నిడివి మొదటి భాగంతో పోలిస్తే ఎక్కువ. కొన్నిరోజులు షూటింగ్‌కు కూడా హాజరయ్యాను. జనవరిలో మిగిలిన షూటింగ్ పూర్తి చేస్తాను' అని చెప్పారు. వచ్చే ఏడాది జూన్ 12న 'జైలర్ 2'ను విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.

# తెలంగాణ పల్లె కథ..దండోరా




కథానాయికల వస్త్రధారణపై నటుడు శివాజీ చేసిన వివాదాస్పద వ్యాఖ్యల తర్వాత దండోరా సినిమా పేరు మరింతగా ప్రచారమైంది. కులవివక్ష వేళ్లూనుకుపోయిన ఓ పల్లెటూరు తుళ్లూరు. తెలంగాణకు చెందిన ఆ ఊరిలో అగ్ర కులానికి చెందిన ఓ మోతుబరి శివాజీ (శివాజీ) కూడా వివక్షకు గురవుతాడు. కన్న కొడుకు విష్ణు (నందు)తోనూ ఆయనకు మాటలుండవు. చివరకు ఆయన మరణించినా తన కుల సంఘం శ్మశానవాటికలో అంతిమ సంస్కారాలు చేయడానికి వీల్లేదని పెద్దలు తీర్మానిస్తారు. అసలు అగ్ర కులానికి చెందిన శివాజీని కుల పెద్దలు ఎందుకు బహిష్కరించారు?ఆయనకీ, శ్రీలత (బిందు మాధవి)కీ మధ్య సంబంధం ఏమిటి? ఊరిలో తక్కువ కులానికి చెందిన రవి (రవికృష్ణ) హత్యకు గురైన తర్వాత చోటు చేసుకున్న పరిణామాలు ఎలాంటివి? శివాజీకి అంతిమ సంస్కారాల నిర్వహణ విషయంలో తలెత్తిన సంఘర్షణపై ఆయన కుటుంబ సభ్యులు, ఊరి సర్పంచ్ (నవదీప్) తీసుకున్న నిర్ణయం ఏమిటి? తదితర విషయాల్ని తెరపై చూడాల్సిందే. సమాజంలో పాతుకుపోయిన వివక్షపై కొత్త దర్శకుడు మురళీకాంత్ 'దండోరా'తో ఓ ప్రయత్నం చేశారు. కుల వివక్ష నేపథ్యాన్ని కొత్త కోణంలో ఆవిష్కరించిన తీరు ఈ సినిమాకు బలం. పరువు హత్యలు.. కుల వివక్ష.. కుల అహంకారంతోనే చోటు చేసుకుంటుంటాయి. మన సినిమాలు చాలావరకూ పరువు హత్యలకు గురైన బాధితుల కోణాన్నే స్పృశించాయి. కానీ, అలాంటి సంఘటనలకు పాల్పడిన కుటుంబాలు కూడా ఛిన్నాభిన్నమవుతాయని, ఆ కుటుంబ సభ్యులకు తీరని వేదననే మిగులుస్తుందని ఇందులో ఆలోచన రేకెత్తించేలా చెప్పారు దర్శకుడు. అగ్ర కులాల్లోని వివక్షనూ, అదే సమయంలో అక్కడ కూడా ఈ జాడ్యాన్ని భరించలేని వ్యక్తిత్వాల్ని, వాళ్ల నిస్సహాయతనీ ఇందులో చూపించిన విధానం చాలా బాగుంది. 2004తో మొదలై, 2019 వరకూ సాగే కథ ఇది. ఆరంభ సన్నివేశాలతోనే దర్శకుడు ప్రేక్షకుల్ని కట్టిపడేశాడు. తాను చెప్పాలనుకున్న విషయంలోని గాఢతని చాటుతూ కథలో లీనం చేయిస్తాడు. శివాజీ పాత్రలోని సంఘర్షణ, మార్పు సినిమాకి ప్రధాన బలం. శివాజీ పాత్ర మార్పు నేపథ్యంలో సన్నివేశాల్లో భావోద్వేగాలు సరిపోలేదనిపిస్తుంది. పతాక సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. ఈ సినిమాకి సంభాషణలే ప్రధాన బలం. 'మన చావు బతుకులు ఊరికి దూరంగానే' అంటూ ఆరంభ సన్నివేశాల్లోని సంభాషణలు మొదలుకొని.. 'చావు అనేది మనిషికి ఇచ్చే ఆఖరి మర్యాద, అది మర్యాదగానే జరగాలి' వంటి సంభాషణలు ఆలోచింపజేసేలా ఉన్నాయి. నటులు ఈ సినిమాపై బలమైన ప్రభావం చూపించారు. ప్రతి ఒక్కరూ ఆయా పాత్రల్లో జీవించారు. అందుకే చిన్న పాత్ర అయినా సరే, సినిమాపై ప్రత్యేకమైన ముద్ర వేసింది. ముఖ్యంగా శివాజీ ప్రథమార్ధంలో చేసిన సందడి ఆయన 'కోర్ట్' సినిమాలో చేసిన మంగపతి పాత్రని గుర్తు చేసింది. ద్వితీయార్ధంలో శివాజీ పాత్రలో మార్పు నేపథ్యంలో సన్నివేశాలు ఆయన నటనలో అనుభవాన్ని చాటుతాయి. శ్రీలత పాత్రలో బిందు మాధవి ఒదిగిపోయారు. ఆ పాత్ర ఎంతో హుందాగా ఉంటుంది. సినిమాకి ఆమె నటన ప్రత్యేక ఆకర్షణ. రవికృష్ణ, మణికా ప్రేమజంటగా కనిపించిన తీరు, ఆ పాత్రల్లో వారి అభినయం సహజంగా ఉంది. సర్పంచ్ సాబ్‌గా నవదీప్ చేసిన సందడి మరింతగా ఆకట్టుకుంటుంది. ప్రతి పాత్రనీ దర్శకుడు చాలా బాగా డిజైన్ చేశారు. దర్శకుడు మురళీకాంత్ చెప్పాలనుకున్న విషయాన్ని బలంగా చెప్పారు.